RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ


ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 18, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 19 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

# భారతదేశ చరిత్రలో మరపురాని దినం

## జాతీయ విపత్తును నివారించిన రోజు

- అప్పుడే ప్రధాని మోదీకి లేఖ...
- అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...
- మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం
- రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా మిగతా.. 2లో

## విపక్షాలు శిక్ష అనుభవించక తప్పదు ప్రధాని మోదీ



కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి

రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు"

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని..

మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించాం



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్

- ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుంది

దిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు... విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించని వైనం
- అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం మిగతా.. 2లో



## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదు

విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయి

పొందకపోయినా అది తమకు విజయమే

ఢిల్లీ: లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ స్పందించారు. మిగతా.. 2లో



## రష్యా చమురుపై అమెరికా యూటర్న్..
## మరో నెల రోజులు ఆంక్షలు ఎత్తివేసిన అగ్రరాజ్యం!

ఢిల్లీ: రష్యా నుంచి దిగుమతి చేసుకునే చమురుపై విధించిన ఆంక్షల విషయంలో అమెరికా ప్రభుత్వం అనూహ్యంగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఆంక్షల నుంచి మినహాయింపును మరో నెల రోజుల పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో భారత్ సహా పలు దేశాలకు భారీ ఊరట లభించింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలను అదుపు చేసేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ శుక్రవారం రాత్రి ఈమేరకు కొత్త లైసెన్స్‌ను జారీ చేసింది. దీని ప్రకారం, రష్యా చమురు, పెట్రోలియం ఉత్పత్తుల కొనుగోలుకు 2026 మే 16 వరకు అనుమతి లభించింది. అయితే, కేవలం రెండు రోజుల క్రితమే అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ మినహాయింపును పొడిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేయడం గమనార్హం. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం పూర్తి భిన్నమైన నిర్ణయం తీసుకుంది. ఈ పొడిగింపు వల్ల భారతీయ రిఫైనరీలకు భారీ ఊరట లభించినట్లయింది. ఏప్రిల్ 17 నాటికి సముద్ర మార్గంలో రవాణాలో ఉన్న (లోడ్ అయిన) రష్యా చమురును ఎలాంటి ఆంక్షల భయం లేకుండా భారత్ ఇకపై దిగుమతి చేసుకోవచ్చు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం, హర్మూజ్ జలసంధి వద్ద రవాణాకు అంతరాయాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ధరల ఒత్తిడిని తగ్గించి, మార్కెట్‌ను స్థిరీకరించేందుకే అమెరికా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు..
## తేల్చి చెప్పిన ఇరాన్

ఇరాన్: తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను ఏ దేశానికీ బదిలీ చేసే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా అమెరికాకు యురేనియంను పంపే అంశం ఎన్నడూ తమ పరిశీలనలో కూడా లేదని తేల్చి చెప్పింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ ప్రభుత్వ టీవీ ఛానెల్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై బఘాయీ స్పష్టతనిచ్చారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు పూర్తిస్థాయిలో రాకపోకలు కొనసాగుతాయని చెప్పడం కొత్త దౌత్యపరమైన ఒప్పందంలో భాగం కాదని తెలిపారు. ఏప్రిల్ 8న అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మేరకే ఈ ప్రకటన చేశారని వివరించారు. ఈ ఒప్పందాన్ని లెబనాన్‌కు వర్తింపజేయడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ ఆరోపించింది. హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికా దళం దిగ్బంధనాన్ని కొనసాగిస్తే, తాము కూడా ప్రతిచర్యలు తీసుకుంటామని బఘాయీ హెచ్చరించారు. ఇరాన్‌పై సంయుక్త దాడుల నేపథ్యంలో ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ ఈ జలసంధిలో ఇజ్రాయెల్, అమెరికా నౌకలపై ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిగా ఇరాన్ ఓడరేవులకు వచ్చే నౌకలను అమెరికా అడ్డుకుంటోంది. ప్రస్తుతం పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, ఇరాన్ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ ప్రయత్నాలు సాగుతున్నాయని బఘాయీ తెలిపారు.

## పాత నోట్ల మార్పిడికి మరో ఛాన్స్..?
## వైరల్ వార్తలపై క్లారిటీ ఇచ్చిన పీఐబీ

ఢిల్లీ: 2016లో రద్దయిన పాత ₹500, ₹1000 నోట్లను మార్చుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో అవకాశం కల్పించిందంటూ సోషల్ మీడియాలో ఒక వార్త విస్తృతంగా ప్రచారమవుతోంది. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కేంద్ర ప్రభుత్వ అధికారిక విభాగం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) స్పష్టం చేసింది. ఇది పూర్తిగా నకిలీ వార్త అని, ప్రజలు ఇలాంటి వదంతులను నమ్మవద్దని హెచ్చరించింది. పాత నోట్ల మార్పిడికి సంబంధించి ఆర్బీఐ ఎలాంటి కొత్త మార్గదర్శకాలను విడుదల చేయలేదని పీఐబీ ఫ్యాక్ట్-చెక్ టీమ్ తేల్చిచెప్పింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న సందేశాలు, స్క్రీన్‌షాట్‌లు పూర్తిగా నకిలీవని పేర్కొంది. కరెన్సీకి సంబంధించిన ఏ సమాచారం కోసమైనా ఆర్బీఐ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే విశ్వసించాలని ప్రజలకు సూచించింది. ఇదే సమయంలో, ప్రస్తుతం చలామణిలో ఉన్న కొత్త ₹500 నోట్లను కూడా రద్దు చేయబోతున్నారనే మరో వదంతిని కూడా ప్రభుత్వం ఖండించింది. ఈ నోట్లు యథాతథంగా చెల్లుబాటులో ఉంటాయని, వాటిని రద్దు చేసే ప్రతిపాదనేదీ లేదని స్పష్టం చేసింది. ఇలాంటి ధ్రువీకరించని, తప్పుడు సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేయవద్దని పీఐబీ ప్రజలను కోరింది. వాస్తవానికి రద్దయిన పాత నోట్లకు ఇప్పుడు ఎలాంటి ఆర్థిక విలువ లేదు. వాటిని మార్చుకునే అవకాశం కూడా పూర్తిగా ముగిసిపోయింది.

## తెరిచినట్టా.. మూసినట్టా..
## హర్మూజ్ వద్ద గందరగోళం..

ఢిల్లీ: ప్రపంచ ఇంధన రవాణాకు జీవనాడిగా భావించే హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తత, గందరగోళం నెలకొన్నాయి. ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హర్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం ప్రకటించారు. లెబనాన్ లో కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం హర్మూజ్ తెరిచే ఉంటుందని, అన్ని దేశాల నౌకలు రాకపోకలు సాగించవచ్చని చెప్పారు. అయితే, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్ జీసీ) నిర్దేశించిన మార్గంలోనే నౌకలు రాకపోకలు సాగించాల్సి ఉంటుందని అరాఘ్చీ షరతు విధించారు. హర్మూజ్ తెరిచామంటూ ఇరాన్ మంత్రి చేసిన ప్రకటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. ఇందుకు ఇరాన్ కు ఆయన థ్యాంక్స్ కూడా చెప్పారు. అయితే, హర్మూజ్ జలసంధిపై అమెరికా నేవీ కొనసాగిస్తున్న బ్లాకేడ్ అలాగే ఉంటుందని చెప్పారు. నౌకల రాకపోకలపై తమ పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇదిలావుంచితే, హర్మూజ్ తెరిచామని ఇరాన్, అమెరికా ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. కఠిన నిబంధనలు, ఇరు దేశాల మధ్య అపనమ్మకం కారణంగా వందలాది చమురు, సరకు రవాణా నౌకలు సముద్రంలోనే నిలిచిపోయాయి. కొన్ని రోజుల క్రితం ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో అంతర్జాతీయ ఒత్తిడి పెరిగింది. చర్చల అనంతరం మార్గాన్ని పునఃప్రారంభించేందుకు ఇరాన్ అంగీకరించింది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే ప్రతి నౌకను తమ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్ జీసీ) క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని షరతు విధించింది. ఈ తనిఖీల పేరుతో జరుగుతున్న జాప్యం, కఠిన వైఖరి నౌకాయాన సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు, అమెరికా తన మిత్రదేశాల నౌకలకు రక్షణగా యుద్ధ నౌకలను రంగంలోకి దించింది. ఇరాన్ నిబంధనలను అమెరికా వ్యతిరేకిస్తుండటంతో ఇరు పక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి తోడు, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు బీమా కవరేజీ ఇచ్చేందుకు కంపెనీలు వెనుకాడుతున్నాయి. కొన్ని సంస్థలు ప్రీమియంలను భారీగా పెంచడంతో ఓడల యజమానులు ముందుకు సాగేందుకు సాహసించడం లేదు. 'మార్గం తెరిచామని ఇరాన్ చెబుతున్నా, క్షేత్రస్థాయిలో యుద్ధ వాతావరణం ఉంది. చిన్న పొరపాటు జరిగినా పరిస్థితి చేయి దాటిపోతుంది' అని ఓ ప్రముఖ షిప్పింగ్ ఏజెంట్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో 20% వాటా ఉన్న ఈ జలసంధి వద్ద ప్రతిష్టంభన కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది.

## విపక్షాలు శిక్ష అనుభవించక
## తప్పదు ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయని అన్నారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళా బిల్లును వ్యతిరేకించి విపక్షాలు పెద్ద తప్పు చేశాయి. కోట్ల మంది మహిళలకు విపక్షాలు సమాధానం చెప్పాలి. రాబోయే రోజుల్లో ఆ పార్టీలు శిక్ష అనుభవించక తప్పదు" అని అన్నారు.

పండుగ చేసుకుంటున్నారా?: కిరణ్ రిజిజు

మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ఘోరమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కాంగ్రెస్‌తో పలుమార్లు సంప్రదింపులు జరిపాం. అయినా అడ్డుకున్నారు. మహిళా బిల్లును అడ్డుకుని పండుగ చేసుకోవడం దుర్మార్గం. ఈ బిల్లు ఎలా అప్రజాస్వామికమో రాహుల్ గాంధీ చెప్పాలి అని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన కేంద్రం.. మహిళా రిజర్వేషన్లతో పాటు డీలిమిటేషన్ సంబంధిత మొత్తం మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అయితే శుక్రవారం సాయంత్రం రాజ్యాంగ సవరణ-131పై లోక్‌సభలో ఓటింగ్ జరగ్గా మెజారిటీ చేరుకోలేక ఆ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. మహిళా రిజర్వేషన్లకు తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని.. ఎన్డీయే ప్రభుత్వం రాజకీయానికి దిగిందని.. డీలిమిటేషన్ అంశాన్ని ఈ రిజర్వేషన్లతో ముడిపెట్టడంతోనే ఓడించామని విపక్షాలు చెబుతున్నాయి. అయితే డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగదని.. మహిళా రిజర్వేషన్ల విషయంలో తాము చిత్తశుద్ధితోనే వ్యవహరించామని ఇటు కేంద్రం అంటోంది.

## లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు చుక్కెదురు...
## విపక్షాల తీరుపై చంద్రబాబు ఫైర్

అమరావతి: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే కీలక బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు చారిత్రక తప్పిదానికి పాల్పడ్డాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశం మాత్రమే కాదని, పార్లమెంటులో సమాన ప్రాతినిధ్యం ఆశిస్తున్న లక్షలాది మంది మహిళలకు చేసిన ద్రోహమని ఆయన అన్నారు. ఈ విషయాన్ని దేశం గుర్తుంచుకుంటుందని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల ప్రత్యేక మెజారిటీ అవసరం కాగా, ఆ మార్కును అందుకోకపోవడంతో బిల్లు వీగిపోయింది. 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పరిణామంపై ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ట్వీట్‌ను రీపోస్ట్ చేస్తూ, మహిళా సాధికారతకు అడ్డుపడిన ప్రతిపక్షాల వైఖరిని ఆయన తప్పుబట్టారు. వారి చర్యల వల్ల దేశం ఒక చారిత్రక అవకాశాన్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు

దిల్లీ: మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. "మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలి" "మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ
## ఎన్నికలకు ఈసీ కసరత్తు..




హైదరాబాద్: తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎస్‌ఈసీ దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జులై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు సవరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. నియోజకవర్గాల వారీగా అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా వర్గీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎస్‌ఈసీ స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. గతంలో 2019 మే నెలలో ఈ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ప్రజాప్రతినిధుల పదవీకాలం గతేడాది జూన్‌తో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వాస్తవానికి గతేడాది సెప్టెంబరులోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నెలకొన్న న్యాయపరమైన చిక్కులతో నిలిచిపోయింది. ఇటీవల హైకోర్టు అనుమతి ఇవ్వడంతో రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో పెరిగిన పట్టణీకరణ కారణంగా గతంతో పోలిస్తే స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్నాయి. పలు గ్రామ పంచాయతీలు సమీప పురపాలికల్లో విలీనం కావడంతో ఈసారి 44 ఎంపీటీసీ, 4 జడ్పీటీసీ స్థానాలు తగ్గాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 566 జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ నివేదిక వెల్లడించింది. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు తమ బలాన్ని నిరూపించుకోవాలని బీఆర్ఎస్, బీజేపీలు సైతం వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్ల జాబితా ఖరారైన వెంటనే బ్యాలెట్ బాక్సుల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి పనులు ప్రారంభం కానున్నాయి.

## ఎన్డీయేకు చీకటి రోజు.. వారికి తొలి ఓటమి

మూడవ పేజి తరువాయి

ఇది డీలిమిటేషన్, మహిళల హక్కుల కోసం తీసుకొచ్చిన బిల్లు కాదన్నారు. విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వాన్ని ఓడించాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఎన్డీయేకు ఇది చీకటి రోజు అని, వారు తీసుకొచ్చిన బిల్లు తొలిసారిగా లోక్‌సభలో ఓడిపోయిందని విమర్శించారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుల విషయంలో ఫలితంతో సంబంధం లేకుండా తమకే ఘనత దక్కేలా అధికారపక్షం ఎత్తుగడ వేసిందని దుయ్యబట్టారు. "బిల్లు ఆమోదం పొందినా.. పొందకపోయినా అది తమకు విజయమేనని వారు విశ్వసించారు. మహిళల హక్కుల కోసం పోరాడేది తామేనని నమ్మించాలనుకున్నారు. కానీ అది అంత సులభం కాదు" అని ప్రియాంక అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడాన్ని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం పేరిట వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేకుండా అధికారపక్షం వ్యవహరించిన తీరును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయన్నారు. "ఇది ప్రభుత్వానికి ఎదురుదెబ్బ. ఆ కూటమి కుదుపునకు లోనయింది" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్రానికి సవాలు విసిరారు. "2023లో ఇప్పటికే ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల బిల్లును తీసుకురండి. అందుకోసం సోమవారం పార్లమెంట్ సమావేశాలు నిర్వహించండి. దానికి మా పూర్తి మద్దతు తప్పకుండా ఉంటుంది. అప్పుడు తెలుస్తుంది.. మహిళా వ్యతిరేకులు ఎవరో" అని ప్రియాంక పేర్కొన్నారు.

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం
## కుదరకుంటే మళ్లీ బాంబుల

మూడవ పేజి తరువాయి

హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏడు విషయాలూ అబద్ధాలేనని ఇరాన్ ప్రధాన రాయబారి మొహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. "శుద్ధిచేసిన యురేనియం మాకు ఇరాన్ గడ్డతో సమానం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాకు తరలించే ప్రసక్తే లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనుండగా, ట్రంప్ విధించిన బుధవారం గడువుతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తదుపరి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## "మన భూమి, మన పంట,
## మన వంటకు చేయూత ఇవ్వండి

అమరావతి: "మన భూమి, మన పంట, మన వంటకు చేయూత ఇవ్వండి. రైతు సొసైటీలకు జాతీయ రహదారుల వెంట ఐదెకరాలు లీజుపై కేటాయించండి. అక్కడ 'తెలుగుదనం' పేరుతో 600 రకాల ఆంధ్ర వంటకాలను పరిచయం చేస్తాం. అమ్మమ్మ, నానమ్మల చేతివంట రుచి చూపిస్తాం' అని సేవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విజయ్‌రామ్ పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుబజార్, శిల్పారామాల ఏర్పాటుతో మన వ్యవసాయం, మన సంస్కృతికి చంద్రబాబు ఎంతో చేయూత అందించారని, అదే తరహాలో 'తెలుగుదనం' వేదికల ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానాల్ని అందిపుచ్చుకోవాలని తొలిసారి సూచించింది చంద్రబాబే అని పేర్కొన్నారు. చిత్తూరుకు చెందిన ప్రవాసాంధ్రురాలు ఝాన్సీలక్ష్మీబాయి, విజయ్‌రామ్ గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తమ ప్రతిపాదనలు వివరించారు. తెలుగుదనం వేదికలతో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి అవకాశం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం సమీపంలోని తరకటూరు వ్యవసాయ క్షేత్రంలో పండించిన 35 రకాల ఉత్పత్తుల్ని చంద్రబాబుకు అందజేశారు. ఈ క్షేత్రాన్ని సందర్శిస్తానని సీఎం హామీ ఇచ్చారని విజయ్‌రామ్ తెలిపారు.

విశాఖలో మన వంటకు విశేష ఆదరణ

"విశాఖపట్నంలో రెండేళ్లపాటు 'భోజన పండగ' నిర్వహించి వివిధ రకాల వంటకాలను పరిచయం చేశాం. దీనికి విశేష స్పందన వచ్చింది. ఏప్రిల్ 1 నుంచి 5 వరకు 'సబల' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి 50వేల మంది వచ్చారు. మన వంటల్ని ప్రజలు కోరుకుంటున్నారనేందుకు ఇదే నిదర్శనం" అని విజయ్‌రామ్ తెలిపారు. 'తెలుగుదనం' వేదికల ప్రణాళికలను వివరిస్తూ.. తెలుగువారికే ప్రత్యేకమైన సుమారు 600 వంటకాల తయారీని ఆ వేదికలపై నేర్పిస్తామన్నారు. 'ఏ కాలంలో ఏం తినాలో తెలియజేస్తాం. మిఠాయిలు, పచ్చళ్లు, ఎద్దు గానుగ నూనెల తయారీ, మట్టి బొమ్మలు, కుండలు చేయడం, బుట్టలు, తాటి మంచాల అల్లికపై శిక్షణ ఇస్తాం. జానపదాలు, తెలుగు పద్యాలు, మహనీయుల వీరగాథలు తెలుసుకునేలా వేదికలు తీర్చిదిద్దుతాం. గో ఆధారిత వ్యవసాయంపై నిరంతర శిక్షణ, వాన నీటి సంరక్షణ, దేశీయ విత్తన నిధి, దేశవాళీ ఆవుల పెంపకం, పాడి పరిశ్రమ నమూనాల్ని తెలియజేస్తాం' అని తెలిపారు.

ముఖ్య కార్యక్రమాలన్నీ అక్కడే

'జిల్లా పరిధిలో నిర్వహించే ముఖ్య కార్యక్రమాల్ని ఆ వేదికలపైనే చేసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. పెళ్లి చూపులు, పర్యావరణహిత వివాహాలు, సీమంతాలు, ఉయ్యాల పండగలు, పుట్టినరోజు వేడుకలు, పదవీ విరమణ వేడుకలూ చేసుకోవచ్చు. ప్రతి జిల్లాలో వేదికను ఐఏఎస్ అధికారి పర్యవేక్షించేలా చూడాలి' అని విజయ్‌రామ్ వివరించారు.

## భారతదేశ చరిత్రలో మరపురాని దినం

హైదరాబాద్: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ నల్ల బిల్లును ఓడించడానికి రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్ష నాయకులంతా ఏకమై జాతీయ విపత్తును నివారించిన ఈ రోజు(శుక్రవారం).. భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మరపురాని దినమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటులో ఏకమైన ప్రజాస్వామ్య శక్తులకు, వివిధ పార్టీల నాయకులకు ఎక్స్‌లో ధన్యవాదాలు తెలిపారు. స్టాలిన్, మమతాబెనర్జీ, అఖిలేష్‌యాదవ్, శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే, లాలూప్రసాద్‌యాదవ్, హేమంత్‌సోరెన్, ఫరూఖ్‌అబ్దుల్లా, నవీన్‌పట్నాయక్, అరవింద్ కేజ్రీవాల్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఈ పోరాటంలో ఐకమత్యంతో, సాహసంతో నిలిచారని ఆయన వివరించారు.

దక్షిణాదికి నష్టమని గొంతెత్తి...

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యం కాదని ఆది నుంచి భాజపా వైఖరిని రేవంత్‌రెడ్డి తప్పుపట్టిన సంగతి తెలిసిందే. లోక్‌సభ సీట్లను పెంచే పద్ధతి దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా నిలబడాలని తమిళనాడు, కర్ణాటక, ఏపీ ముఖ్యమంత్రులు ఎం.కె. స్టాలిన్, సిద్ధరామయ్య, చంద్రబాబుకు ముందే ఆయన లేఖలు రాశారు. మహిళో రిజర్వేషన్లు, డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను కలిపి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆ లేఖలలో వివరించారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే రాష్ట్రాలు నష్టపోతూ, జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని సీఎం చేసిన వాదన జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని, ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.

అప్పుడే ప్రధాని మోదీకీ లేఖ...

నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కూడా రేవంత్‌రెడ్డి ముందే లేఖ రాశారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అందులో కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా ఈ లేఖ రాసినట్లు అప్పుడే తెలిపారు.

మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్యానికి నైతిక అవసరం

మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని బిల్లులను ప్రవేశపెట్టడానికి ముందే సీఎం రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలో, అసెంబ్లీల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని చెప్పారు. జనాభా లేదా ప్రోరేటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని ఆయన స్పష్టం చేశారు.

అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష కాకూడదని...

1970ల నుంచి రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని, రాష్ట్రాలకు ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రోరేటా పద్ధతిలో సీట్లు పెంచితే దేశ సమాఖ్య వ్యవస్థలో సమతౌల్యం దెబ్బతింటుందని సీఎం రేవంత్ వాదించారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని.. కానీ బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని, ఇది దక్షిణాది-ఉత్తరాది అసమానతకు సంకేతమని వివరించారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందని బిల్లులను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన అప్పుడే తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది, మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష పడుతుందని, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఇది అంకెల విషయం కాదని, దేశ సమగ్రత, సమానత్వం, న్యాయానికి సంబంధించిన ప్రాథమిక అంశమని ఆయన నొక్కిచెప్పారు.

## భాజపా నాటకాన్ని దేశ ప్రజలు చూశారు

హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ల బిల్లు పేరుతో భాజపా ఆడిన నాటకాన్ని దేశ ప్రజలు చూశారని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారాస సహా అన్ని రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేషన్లకు సానుకూలంగా ఉన్నప్పటికీ భాజపా రాజకీయాలతోనే వీగిపోయిందన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. "మహిళా బిల్లు వైఫల్యానికి భాజపానే కారణం. డీలిమిటేషన్ అంశాన్ని అనవసరంగా జోడించి క్లిష్టతరం చేయడంతోనే బిల్లు నిలిచిపోయింది. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాలతోనే రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం సమస్యలు సృష్టించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందని అనేక పార్టీలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ అంశాన్ని పట్టించుకోకుండా కేంద్రం ముందుకు వెళ్లడంతో చారిత్రక అవకాశం కోల్పోయాం. డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా కొత్తగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలి' అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ పునర్విభజన చట్టం ప్రకారం అసెంబ్లీ సీట్ల పెంపు రాష్ట్ర హక్కు అని అన్నారు. జమ్మూకశ్మీర్, అస్సాంలో సీట్ల పెంపు చేపట్టిన కేంద్రం... తెలంగాణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. 2028లోపు సీట్ల పెంపునకు ప్రత్యేక బిల్లు తీసుకురావాలన్నారు.

## 'రప్పా రప్పా నరకడం', 'రక్తాభిషేకాలు చేయడం' వారి సంస్కృతి

అమరావతి: 'జగన్ ఇంట్లో ఉంటే ఆయన ఇంటి వరకే నష్టం.. కానీ ఆయన రాజకీయాల్లో ఉంటే రాష్ట్రానికి నష్టం. వైకాపా నాయకులు పొట్టేళ్లను నరికి రక్తాభిషేకాలు చేస్తున్నారు, అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరుకుతాం అని పోస్టర్లు పెడుతున్నారు. ఇదీ వాళ్ల సంస్కృతి' అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వైకాపా అరాచకాలు, దుర్మార్గాల్ని ప్రజలకు వివరించాలని సూచించారు. పనితీరు ప్రాతిపదికగా ఒక మండలాధ్యక్షురాలిని, క్లస్టర్ ఇన్‌ఛార్జిని పార్టీలో అత్యున్నతమైన పొలిట్‌బ్యూరోలోకి తీసుకున్నామని వివరించారు. 'కార్యకర్తే అధినేత' అన్న విధానానికి ఇదే నిదర్శనమన్నారు. 'పని చేసేవారికి గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తుంది. ఎన్నికలకు ముందు పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఆ హామీల్ని అమలు చేశాం. గతంలో కంటే రెట్టింపు సంక్షేమం అమలు చేస్తున్నాం. వీటికి కార్యకర్తలు ఓనర్‌షిప్ తీసుకోవాలి. ప్రభుత్వం ఏ పని చేసినా దాని ఫలితం పార్టీకే దక్కుతుంది' అని చంద్రబాబు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజామోదం ఉన్నవారికే టికెట్లు ఇచ్చామని గుర్తుచేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా మీ అభిప్రాయం తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేశాం.. ఫలానా వాళ్లు గెలవరనుకుంటే నాకు సన్నిహితంగా ఉన్నా సరే టికెట్ ఇవ్వలేదని చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి నాయకత్వానికి చంద్రబాబు పిలుపునిచ్చారు. 'వివిధ సర్వేల ద్వారా ప్రజాప్రతినిధుల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి తెలుసుకుంటున్నాను. నాయకులు ప్రజలకు నష్టం కలిగించే పనులు చేసినా, కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గినా పార్టీకి నష్టం. బలమున్న నియోజకవర్గాన్ని అసమర్థ నాయకుడి చేతిలో పెడితే ఓటమి ఖాయం. మంచి నాయకుణ్ని బలహీన నియోజకవర్గానికి పంపిస్తే పార్టీ గెలుస్తుంది. కార్యకర్తలు నిత్య విద్యార్థుల్లా ఉండాలి. జీవితాంతం నేర్చుకోవాలి. శిక్షణలో నేర్చుకున్న అంశాల్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. కార్యకర్తల సంక్షేమం చూస్తాం: 'క్యాడర్‌ను పట్టించుకునే పార్టీ తెదేపా. అందుకే పార్టీ కోసం ప్రాణాలర్పించిన, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తల పిల్లల్ని చదివిస్తున్నాం. వీలైనంత మంది కార్యకర్తల్ని ఈ-3 (ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) ద్వారా ఆర్థికంగా పైకి తీసుకొస్తాం' అని చెప్పారు. 'రాష్ట్రమంతటా మే 15కే పంటలకు నీళ్లివ్వబోతున్నాం. జలధార కార్యక్రమంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేపట్టాం. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలి' అని సూచించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని పరిష్కరించాల్సిందిగా అధికారుల్ని ఆదేశించారు.

## 'ఇంతకు తెగిస్తారా?'.. నిర్మలపై మమత ఫైర్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ఎన్నికల సంగ్రామం అనూహ్య మలుపులు తిరుగుతూ మరింత వేడెక్కింది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. సాక్షాత్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసీసీ) ఉల్లంఘించి, మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసేలా వ్యవహరిస్తున్నారని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ)డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.

తాజాగా బీజేపీ నేతలు పంపిణీ చేసిన 'మాతృశక్తి గ్యారెంటీ కార్డుల' చుట్టూనే ఇప్పుడు కొత్త రాజకీయ వివాదం నడుస్తోంది. ఈ కార్డుల ద్వారా మహిళా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.3,000 జమ చేస్తామని బీజేపీ పరోక్షంగా హామీ ఇస్తోంది. ఎన్నికల సమయంలో ఇలాంటి ఆర్థిక ప్రయోజనాలను ప్రకటించడాన్ని మమతా బెనర్జీ తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్య నిబంధనలను అపహాస్యం చేస్తూ, ఓటర్లకు బహిరంగంగా లంచం ఇవ్వడమేనని ఆమె మండిపడ్డారు. పోలింగ్‌కు ముందే ఆదరాబాదరాగా కొత్త ఖాతాలు ఎందుకు తెరుస్తున్నారని, ఇదంతా మహిళా ఓటర్లను ప్రలోభపెట్టే ఓటు బ్యాంకు జిమ్మిక్కు మాత్రమేనని ఆమె ఆరోపించారు.

ఈసీ నిష్పాక్షికతపై దీదీ ప్రశ్నల వర్షం

ఈ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును కూడా ముఖ్యమంత్రి తప్పుబట్టారు. ఈసీ కేవలం ప్రతిపక్షాలపై మాత్రమే ఉక్కుపాదం మోపుతోందని, అధికార బీజేపీ నేతలు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆమె ప్రశ్నించారు. అందరికీ చట్టం సమానమే అయినప్పుడు, బీజేపీ నేతలపై వచ్చిన ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ప్రధాని పదవిపై తనకు అపార గౌరవం ఉందని, అయితే ప్రజలను ఇలా బహిరంగంగా తప్పుదోవ పట్టిస్తుంటే తాను మౌనంగా ప్రేక్షకపాత్ర పోషించలేనని మమత అన్నారు. ఆర్థిక మంత్రిపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఉత్కంఠ రేపుతోన్న బెంగాల్ పోరు

రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఒక కేంద్ర మంత్రిపై ఆరోపణలు చేయడంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే తమవి కేవలం మహిళా సాధికారతకు సంబంధించిన పరిపాలనా పరమైన హామీలే తప్ప, ఎలాంటి ఎన్నికల ప్రలోభాలు కావని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సరికొత్త వివాదం ఓటర్ల మనోభావాలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ రాజకీయ పోరులో అందరి దృష్టి ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయం మీదే నిలిచింది.

## శివరాంపల్లి అంగన్వాడి కేంద్రానికి సొంత డబ్బులతో రెండు ఫ్యాన్లు పంపిణీ:బిజెపి నాయకులు గుడిసె యాదయ్య



రాజేంద్రనగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులకు వేసవి కాలం ఫ్యాన్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్న దానిని గుర్తించి సొంత డబ్బులతో రెండు ఫ్యాన్లు అందజేయడం జరిగిందని బిజెపి పార్టీ నాయకులు గుడిసె యాదయ్య తెలిపారు.శనివారం శివరాం పల్లి వీకర్ సెక్షన్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో వేసవికాలం ఎండలు మండుతున్న సమయంలో అంగన్వాడి కేంద్రానికి రెండు ఫ్యాన్లు ఇవ్వడం జరిగిందని భారతీయ జనతా పార్టీ నాయకులు గుడిసె యాదయ్య అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజకీయాలక అద్భుతంగా,ప్రజలు ప్రభుత్వాలక సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ డాక్టర్ జగ్జీవరావు జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్,నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబల రాజు,పి.వెంకటేష్,శివాజీ పొదుపు సంఘం అధ్యక్షులు శివకుమార్,సాదు,రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు ఆమోదం, డీలిమిటేషన్ వద్దు



ఖమ్మం, నేటి శుభోదయ ::: డీ లిమిటేషన్ సవరించి అన్ని పార్టీల ఆమోదంతో బిల్లును ప్రవేశపెట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ లో జరిగిన సంఘటన లో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డీ లిమిటేషన్ బిల్లు రెండింటిని బిజెపి మోడీ ప్రభుత్వం హడావుడిగా దొడ్డిదారిన నెగ్గించేందుకు , మోసపూరిత ఆలోచన చేసి బిల్లును పాస్ చేయించుకునేందుకు కుట్ర పన్నింది అని వారు ఆరోపించారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ నేతృత్వంలో అన్ని విపక్ష పార్టీల ను కలుపుకొని జరిగే నష్టాన్ని వ్యతిరేకిస్తూ, విపక్ష పార్టీల ను దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను సేకరించి, వారి సలహాలు తీసుకొని బిల్లు పెడితే ఎవరికి నష్టం జరుగ కుండా చూడాలని వారు అన్నారు. గతంలోనే 2023లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది. వారు సంతకం చేశారు. అట్టి ఆమోదముద్ర పొందిన బిల్లును మరలా తీసుకొచ్చి విపక్ష పార్టీల ను, దేశ ప్రజలను మోసం చేసే విధంగా ఎన్ డి ఏ వారు కుట్ర పన్నారు అని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్వకుంట్ల గోపాలరావు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బూర్లె లక్ష్మీనారాయణ, ఏలూరు శ్రీనివాసరావు లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సంక్షేమం

ఇందిరమ్మ చీరలు ఇంటింటికి పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం 46వ డివిజన్ కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ చీరలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని, అందులో భాగంగా మహిళలకు సంబంధించి ఉచిత బస్సు, ఫ్రీ కరెంట్ బిల్లు, రేషన్ కార్డులలో లేదా ఇతర పథకాలలో మహిళల పేర్లు ప్రధానంగా ఉండడం తద్వారా మహిళల పేర్లు మీద ప్రభుత్వ పథకాలను అందించడం చేస్తూ ప్రజా రంజకమైన పాలన కొనసాగిస్తుందని, ఖమ్మం నియోజకవర్గం లో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో మునుపెన్నడు లేని అభివృద్ధి జరుగుతుందని, వారి సహకారంతో డివిజన్లో అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ప్రజలలో విశేషణ ఆదరణ లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబిసి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్, కన్నం రమేష్, సెల్వం జ్ఞానేశ్వర్, నగర దీపికలు స్వప్న, ప్రియాంక, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు




C

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమకారులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు . తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు . అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి , తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి , ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి , ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి , హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి మరియు 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , పగడాల నరేందర్ , లింగనబోయిన సతీష్ , బత్తిన మధు గౌడ్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , కొంద్రు రజనీకాంత్ , అజ్మీరావీరన్న , బానోతు రాంబాబు , గొట్టిపర్తి శ్రీనివాస్ , మోత్కురి వెంకటాచారి , అశోక్ సింగ్ , గాజుల రవి , ఎస్ కే యాకూబ్ , గాలి రాము , ఇనుప శీను , కొట్టే ఉపేందర్ , ఇనుప సుందర్రావు , పసుపులేటి శ్రీనివాస్ , రాజు , బాబురావు తదితరులు పాల్గొన్నారు

# పునర్వికకు పునర్జన్మ

**- చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా మంత్రి నారా లోకేష్ అలుపెరుగని కృషి**

**- రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా ఇంజెక్షన్ విదేశాల నుంచి తెప్పించేందుకు లోకేష్ సాయం**

**- మంత్రి నారా లోకేష్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు**

**- నెటిజన్లు, ప్రజల ప్రార్థనలు-సహాయం ఫలించేందుకు అన్నగా అండగా నిలిచిన లోకేష్**

**- పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి లోకేష్, వైద్యులు, ప్రజలకు కుటుంబసభ్యుల కృతజ్ఞతలు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: కొన్ని నెలల క్రితం మీడియా-సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా --సేవ్ పునర్విక పునర్వికను కాపాడుకుందాం. అంటూ లక్షల హృదయాలు స్పందించాయి. చేతనైన సాయం చేశాయి. చేయలేని వారు ప్రార్థించారు. ఇంజెక్షన్ కోసం వెల్లువలా విరాళాలు వచ్చాయి. ఇంకా చిన్నారి చిరునవ్వులు వెలగాలంటే 6 కోట్లు కావాలి. అప్పుడే అందింది మంత్రి నారా లోకేష్ రూపంలో ఆపన్నహస్తం. ఇంకా ఎంత అవసరమైతే అంతా తానే సమీకరిస్తానని, అన్ని విధాలా అండగా ఉంటానని పునర్విక తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి చిట్టి చెల్లెలు చిరునవ్వుల కోసం అన్నగా అన్నీ తానై వ్యవహరించిన నారా లోకేష్. పునర్వికకు పునర్జన్మను ప్రసాదించే చికిత్సకు సాయం అందించారు. విదేశాల నుంచి రూ.16 కోట్ల ఇంజెక్షన్ తెప్పించేందుకు సహకరించారు. ఇంజెక్షన్ వేసేటప్పుడు చిన్నారి పునర్విక చెంతనే ఉన్నారు. సాయం అందించిన లక్షలాది మంది ప్రార్థనలు ఫలించాయి. పునర్జన్మ పొందిన పునర్విక అన్నయ్య లోకేష్ చేతుల్లోంచి బోసినవ్వులు చిందిస్తోంది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండతో పునర్జన్మ లభించింది. ఇంజెక్షన్ ను అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు మంత్రి నారా లోకేష్ చేసిన సాయంతో పునర్విక ప్రాణాలు నిలిచాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రెయిన్ బో పిల్లల ఆసుపత్రిలో ఈ ఉదయం మంత్రి నారా లోకేష్ సమక్షంలో వైద్యులు అమెరికా నుంచి తీసుకువచ్చిన జోల్ జెన్ స్మా అనే జీన్ థెరపీ ఇంజెక్షన్ ను చిన్నారికి ఇచ్చారు.

అనంతరం మంత్రి లోకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏడుస్తుండటంతో కొద్దిసేపు ఎత్తుకుని లాలించారు. చిన్నారిని కాపాడటం తన బాధ్యత అని, అన్ని విధాలా అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణాలు కాపాడుకోగలిగామని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

### - రూ.16 కోట్ల ఇంజెక్షన్ ఒక్కటే మార్గం

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి తండ్రి జంపాల మంగళ సురేష్ కుమార్ క్షవర వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పునర్విక జన్మించి ఆరు నెలలలైనా శరీరం కదిలించకపోవడంతో కర్నూలులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కర్నూలు వైద్యుల సలహా మేరకు చిన్నారిని హైదరాబాద్ లోని రెయిన్ బో చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకిందని, చిన్నారిని రక్షించుకునేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్ స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ అని వైద్యులు తెలిపారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు సురేష్ కుమార్, పుష్పావతి ఈ ఏడాది జనవరి నుంచి దాతల సాయం కోరారు. పునర్వికను కాపాడాలంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిఒక్కరూ స్పందించి మానవత్వం చాటుకున్నారు. ఫిబ్రవరి నాటికి విరాళాల ద్వారా రూ.10 కోట్ల వరకు సమకూరాయి. సాయం కోసం ఎక్స్ ద్వారా చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్ ను విజ్ఞప్తి చేశారు. ఆపదలో అండగా నిలిచే మంత్రి నారా లోకేష్.. పునర్విక ఆరోగ్య పరిస్థితిపై తక్షణమే స్పందించారు. పునర్విక బాధ్యత తీసుకుంటానని, చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు. దీంతో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.

### ఇంజెక్షన్ కోసం మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షణ

అమెరికా నుంచి ఖరీదైన ఇంజెక్షన్ ను త్వరితగతిన హైదరాబాద్‌కు రప్పించే పనిని తన సిబ్బంది ద్వారా నిరంతరం లోకేష్ పర్యవేక్షించారు. ప్రముఖ ఔషధ కంపెనీ నోవార్టిస్, రెయిన్ బో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులను సమన్వయ పరిచారు. వైద్య పత్రాలు, ఒప్పందాలు పూర్తిచేయడం, ప్రభుత్వ ధృవపత్రాలు, వినతులు తయారీ, చెల్లింపులు, రవాణా అంశాల్లో సహాయ సహకారాలు అందించారు. పునర్విక చికిత్సలో ఎలాంటి ఆలస్యం జరగకుండా మంత్రి లోకేష్ చేసిన కృషితో నిండు ప్రాణాలు నిలిచాయి.

### - ఇది పునర్జన్మే

తాము పునర్వికకు జన్మనిస్తే మంత్రి నారా లోకేష్, మానవతాహృదయాల స్పందనతో పునర్జన్మ లభించిందని తల్లిదండ్రులు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని భావోద్వేగంతో చెప్పారు. తమ చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడేందుకు సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటానని లోకేష్ భరోసా ఇచ్చారని తెలిపారు. వైద్యం అందించిన డాక్టర్లు, స్పందించిన ప్రతి హృదయానికి, ప్రార్థించిన ప్రతీ ఒక్కరికీ, సాయం అందించిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు తెలియజేశారు పునర్విక తల్లిదండ్రులు.

# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

**నాణ్యమైన విత్తనాల సరఫరాపై తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ దృష్టి**

**- జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యం**

**--- 30 వేల క్వింటాళ్ల విత్తనాల సరఫరా ప్రణాళిక, వరితో పాటు పెసర, మినుము, కంది విత్తనాల సరఫరా**

**- అన్ని రకాల విత్తనాల పంపిణీలో సహకార సంఘాలు చురుకుదనం అవసరం**

**- ఖమ్మంలో డీలర్లు, సహకార సంఘాలతో సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాబోయే వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు. వానకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు. సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సులభంగా అందేలా సేవాభావంతో పాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు.అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు. కల్తీ విత్తనాల నియంత్రణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చట్టం లక్ష్యమని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నేడు ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**-గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్టిపణ**

**-వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నూతన విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుందని గౌడ సంఘం నాయకులు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో విరత్వానికి, పట్టుదలకు, సామాజిక న్యాయానికి మారుపేరైన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవ్య విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టించుకోవడం జరుగుతుందని,ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే,ఆదివారం ఉదయం11:00 గంటలకు వెల్జాల్ గ్రామంలోని హైస్కూల్ రోడ్డులో ప్రధాన రహదారిపై పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ అత్యంత వైభవంగా ఆవిష్కరించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి రానున్న ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు. మన ఐక్యతను,ఆత్మ గౌరవాన్ని చాటుకునే ఈ గొప్ప కార్యక్రమంలో వెల్జాల్ మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.



## ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్‌ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్

**- ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యులు**

**"అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా కలెక్టర్ అనుదీప్ మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళు న్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి, పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి, బాధితుడికి తక్షణమే తగిన, మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూపిన మానవతా దృక్పథం, సేవాభావం, సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు, మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.



## మొక్కజొన్న రైతులు దగ్గర అక్రమంగా
# డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదు
### : సిపిఐ రైతు సంఘం

కొనిజర్ల, ఖమ్మం , నేటి శుభోదయ ::: మొక్కజొన్న రైతులు దగ్గర ధాన్యం ట్రాన్స్పోర్ట్ లో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాల్సిన సమయంలో ట్రాన్స్పోర్ట్ అక్రమ కొరతను సృష్టించి కొంతమంది వ్యక్తులు రైతుల దగ్గర నుండి ధాన్యం ట్రాన్స్పోర్ట్ కొరకు డబ్బులు ఇస్తేనే లారీలు వస్తున్నాయని రైతులను ఆందోళపరిచి ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా మార్కెఫేడ్ అధికారికి శనివారం వారు ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలు, గాలి దుమ్ములు వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని మొక్కజొన్న ధాన్యం రైతులు నష్టపోకుండా ధాన్యం ట్రాన్స్పోర్ట్ కు ప్రత్యేక చర్యలు తీసుకొని మొక్కజొన్న ధాన్యాన్ని ఎగుమతులు వేగవంతం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## వికారాబాద్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
### ప్రారంభించిన ఏ ఎమ్ సి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ 18 ఏప్రిల్ నేటి శుభోదయ వికారాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర మార్క్ఫెడ్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో నిర్వహించబడింది.తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాల్‌కు 2,400 రూపాయల మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తమ పంటను విక్రయించి మంచి ధర పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్, డీసీఎంఎస్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్యాస్ ఆఫీస్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన
### -- ఫైర్ ఆఫీసర్ బిక్షపతి.




సదాశివపేట ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో సదాశివపేటలోని హెచ్ పి గ్యాస్ ఆఫీస్, మరియు గోదాములోఅగ్ని ప్రమాదాలపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ బిక్షపతి మాట్లాడుతూ ఆఫీసులో జూ2 (కార్బన్ డయాక్సైడ్) మరియు ఖఎఎ (డ్రై కెమికల్ పౌడర్) మంటలు ఆర్పడానికి ఈ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని గ్యాస్ ఆఫీస్ యాజమాన్యానికి వివరించడం జరిగింది. అంతేగాక గ్యాస్ సిబ్బందికి గ్యాస్ కస్టమర్లకు కూడా ప్రమాదాలు సంభవించినప్పుడు



తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్యాస్ కస్టమర్లకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రవికుమార్, శ్రీశైలం, సాయికుమార్, నవీన్ కుమార్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవలోనే మహా ఆనందం
### - మానవతను చాటుకున్న పులిమామిడి రాజు.



సదాశివపేట ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :సొంత నిధులతో కబ్రస్తాన్‌లో బోరుబావి వేహించిన 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సదాశివపేటపట్టణంలోని పాత పెరుమాళ్ళ ఆలయ సమీపంలో జాతీయ రహదారి 65 వద్ద గల ముస్లిం సోదరులకు చెందిన కబ్రస్తాన్ ప్రాంగణంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉందని, వారు పులిమామిడి రాజును కలిసి చెప్పిన వెంటనే కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు స్పందించి తనసొంత నిధులతో బోరుబావిని వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. కబ్రస్తాన్‌కు వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ బోరు బావి ఉపయోగ పడుతుందన్నారు. ఈ నూతన బోరుబావి ఏర్పాటుతో ప్రస్తుతం అక్కడికి వచ్చే ప్రజలకు మంచి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సేవాభావాన్ని అభినందిస్తూ, ప్రజల సమస్యలపై చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కబ్రస్తాన్ కమిటీ సభ్యులు అక్బర్ హుస్సేన్, మక్సుద్, మహమ్మద్ ఫయాజ్, సర్వర్, అన్వర్, పర్వేజ్, హాజీ పటేల్, హర్షద్, రఫీ, జబ్బార్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి ని
# సన్మానించిన జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం గ్రామాలలో జరుగుతున్న.. విషయాలపై.. సిఐ రాఘవేందర్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది కొన్ని గ్రామాలలో డ్రగ్స్ అరికట్టాలని అలాగే బెల్ట్ షాపులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామాలలో శాంతిభద్రతలను ఉండే విధంగా చర్యలు చేపట్టాలని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయగా.. సిఐ రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి.. ఎలాంటి సమాచారం ఉన్న మాకు తెలియపరచినట్లయితే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. మీడియా మిత్రులు.. వై యాదగిరి, శ్రీనివాస్, కృష్ణ చారి, నరసింహ గౌడ్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

## వర్షాకాలం సమీపించక ముందే పందెం వాగుపై
# స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు పూర్తిచేస్తే రాబోవు విపత్తును నివారించవచ్చు


### మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ



రాజేంద్రనగర్,ఏప్రిల్18(నేటి శుభోదయం):వర్షాకాలం సమీపించక ముందే పందెం వాగుపై స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు పూర్తిచేస్తే రాబోవు విపత్తును నివారించవచ్చు అని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ తెలిపారు.శనివారం బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు శనివారం ఈ.వి.వీ కాలనీని సందర్శించి పందెంవాగు స్టార్మ్ వాటర్ డ్రెయిన్,పెద్ద చెరువు వద్ద నిర్మాణ పనులు,నెక్నంపూర్ చిన్న చెరువు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనుల పురోగతిని పరిశీలించడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూలపాళ సీతారాం తెలిపారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు డ్రెయిన్ పనులు సాధారణంగా డౌన్ స్ట్రీమ్ నుండి అప్ స్ట్రీమ్ వైపు ప్రారంభం కావాలన్నారు.అయితే ఇప్పటివరకు నాలా పనులు ప్రారంభం కాలేదన్నారు. డ్రాయింగ్స్ సిద్ధంగా లేవనే కారణంతో ఆలస్యం జరుగుతోందని తెలిసిందని ఆయన సూచించారు.2025 ఆగస్టులోనే టెండర్లు పిలిచినప్పుడు ఇప్పటికీ డ్రాయింగ్స్ సిద్ధం కాకపోవడం విచిత్రంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం పందెం వాగు నాలా చెత్తతో నిండిపోయిందన్నారు. సమీప కాలనీల డ్రెయిన్ పైపుల ఔట్ లెట్ కంటే నీటి మట్టం ఎత్తులో ఉందని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో కామారెడ్డి తరహాలో భారీ వర్షాలు పడితే మణికొండలోని లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా ప్రతిభ స్కూల్ దగ్గర నుంచి ఇ.వి.వి కాలనీ వరకు తీవ్ర ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు.రానున్న వర్షాకాలంని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టినట్టు దాఖలాలు లేవు ఆయన ఆరోపించారు.సాధారణంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పనులు జరుగు తున్నప్పుడు సంబంధిత పని గురించి బోర్డుపై వివరాలు ప్రకటించడం జరుగుతుందన్నారు.కానీ జరుగుతున్న పనులపై ఎక్కడా స్పష్టమైన వివరాలు లేవు అని ఆయన సూచించారు. నెక్నంపూర్ సర్వే నం.20లో ప్రతి పాదిత ఎస్టీపీ పనులు ఇంకా ప్రారంభం కానే కాలేదని తెలిపారు.కనీసం మట్టి పని కూడా ప్రారంభించలేదు అని అన్నారు.చిన్న చెరువు ఎ.స్టీ.పీ పనులపై ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు అని ఆయన సూచించారు.పూజా బిల్డర్స్ నిర్మించిన రిటైనింగ్ వాల్ వెలుపల నుంచి ఎస్.టి.పికి సంబంధించిన పైపులు వేయబడు తున్నాయన్నారు. ఇది బిల్డర్ యొక్క సరిహద్దు అయితే భవిష్యత్తులో నిర్వహణ సమస్యలు తలెత్తుతాయని ఆయన సూచించారు. ఇది బఫర్ జోన్ అయితే బిల్డర్ భూమి,బఫర్ జోన్ మధ్య స్పష్టమైన విభజన ఉండాలని ఆయన తెలిపారు.

ఈ విషయంలో సంబంధిత అధికారులు,ముఖ్యంగా హైడ్రా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదు అని ఆయన హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే పనులు ప్రారంభించి,పారదర్శకంగా వివరాలు ప్రకటించి,వర్షాకాలంకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలినీ కోరారు.అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్,యాలాల కిరణ్,భాను చందర్,జై రామ్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్,కందాడ ప్రవీణ్, చెరుకూరి బాలాజీ, వెంకట్ చకిలం డిమాండ్ చేశారు.

## మేలిగిరి పెట్ గ్రామంలో
# ఘనంగా పోషన్ పక్వాడ కార్యక్రమం




సదాశివపేట ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి : మెలిగిరి పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ షబౌద్దీన్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు, ఉప సర్పంచ్ యదయ్య , వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్ ఇందిరమ్మ, మీనా ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాతా, శిశు, వయోవృద్ధుల, వికలాంగుల శాఖ జిల్లా స్థాయి అధికారి డిడబ్ల్యూ ఓ శ్రీమతి లలితా కుమారి, సిడిపిఓ చంద్రకళ, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య , ఉమెన్ ఎంపవర్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ పల్లవి, గ్రామంలోని పాఠశాల హెడ్మాస్టర్,ప్రాజెక్టు పరిధిలోని అందరు సూపర్వైజర్లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, గ్రామంలోని తల్లిదండ్రులు లబ్ధిదారులు, గ్రామంలోని యువకులు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యంగా ఈ సంవత్సరం పోషణ్ పక్వాడా ఏప్రిల్ 9 వ తేదీ నుండి 23 తేదీ వరకు ఆయా గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క మెదడు అభివృద్ధి గురించి, తీసుకునే ఆహారం పట్ల జాగ్రత్తల గురించి, ఆరోగ్యమే మహాభాగ్యము తద్వారా మానసిక పెరుగుదలను పిల్లలలో ఏ విధంగా పెంపొందించాలి, 0 నుండి 6 సంవత్సరాల పిల్లలలో శరీరక మరియు మానసిక అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర, మరియు అంగన్వాడి టీచర్ యొక్క పాత్ర, అదేవిధంగా పిల్లల పెరుగుతున్నటువంటి సమాజం యొక్క పాత్ర ఏ విధంగా పోషించాలో చర్చించడం జరిగింది. పిల్లలకు జంక్ ఫుడ్ దూరంగా ఉంచండి.ఆరోగ్యవంతమైనటువంటి చిరుధాన్యాల ద్వారా వండినటువంటి వంటలను తినిపించండి, ఆయా కాలాల్లో పండుతున్నటువంటి పండ్లు, కాయలు వంటివి తప్పనిసరిగా తినిపించండి, అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందుతున్నటువంటి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా మాతా శిశు సంక్షేమ అధికారి శ్రీమతి లలిత కుమారి లబ్ధిదారులను ఉద్దేశించి చెప్పడం జరిగింది.

# బీజేపీ కపటనీతి బట్టబయలు చేశాం
### షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ 'వీర్లపల్లి శంకర్"
### షాద్ నగర్ లో మీడియా సమావేశం ఏర్పాటు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 18: 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రతిపక్షాల విజయమని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ 'వీర్లపల్లి శంకర్" అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహిళా బిల్లును అడ్డుపెట్టుకొని డిలిమిటేషన్ బిల్ ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యను ప్రజాశక్తులు అడ్డుకున్నాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తులు ఏకమైతే ఎలాంటి దురుద్దేశపు చట్టాలనైనా అడ్డుకోవచ్చని ఈ పరిణామం రుజువు చేసిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలనే చిత్తశుద్ధి బీజేపీ ప్రభుత్వానికి లేదని శంకర్ అన్నారు. ఫలితంగానే పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోయిందన్నారు. మహిళా రిజర్వేషన్‌లో ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తమ పార్టీ డిమాండ్ చేసిందని చెప్పారు. సంపన్నులే కాకుండా సామాన్య మహిళలు రాజకీయాల్లోకి రావాలనేదే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు. కానీ, తమ డిమాండ్లను పట్టించుకోకుండా కేంద్రం మొండిగా వ్యవహరించిందని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ బిల్లులు తెరపైకి తెచ్చిందన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్ అంశాన్ని జోడించి బీజేపీ కుట్రపూరిత రాజకీయం చేసిందని శంకర్ ఆరోపించారు. పార్లమెంటులో నిన్నటి పరిణామాలు బీజేపీ కపటనీతిని బట్ట బయలుచేశాయన్నారు. ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. కాగా, లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య రాజ్యాంగ విజయమని తెలిపారు. చట్టవిరుద్ధంగా డీ లిమిటేషన్ బిల్లును తేవడానికి బీజేపీ చేసిన కుట్రలను కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు పెంచుకొని రాజకీయ లబ్ధి పొందడానికి వేసిన ఎత్తుగడ దెబ్బతిన్నదని, బీజేపీ ప్రభుత్వ నియంత పోకడలకు అడ్డుకట్ట పడిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసిన తర్వాత చట్ట సవరణ చేయాలనే కాంగ్రెస్ డిమాండ్ నెగ్గిందన్నారు. 2023లో ఆమోదం పొందిన మహిళా బిల్లు అమలు కోసం బీజేపీపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ఉద్యమిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కొత్తూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఏరోళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచ్ సీతారాం, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ముబారక్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు..



# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన
### : నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డిం– మద్యం సేవించి వాహనాలు నడపరాదు...– రోడ్డు భద్రతా నియమావళి పాటించండి



నారాయణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. నారాయణఖేడ్ నియోజకవర్గ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, సామాజిక బాధ్యతగా 'అరైవ్ అలైవ్' వంటి కార్యక్రమాల ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంపై పోలీస్ శాఖను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.రోడ్డు పై వెళ్లేటప్పుడు ఫోన్ మాట్లాడడం కానీ మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రతి ఒక్కరు వాహనాలను నడపాలని ఎమ్మెల్యే సూచించారు త్వరలోనే లైసెన్స్ డ్రైవ్ మరియు ఇన్సురేషన్ మేలాలను నియోజకవర్గంలో నిర్వహిస్తామని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారూ ప్రతి ఆరోగ్యవంతుడైన యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతినదని, పైగా కొత్త రక్తం ఊరి మరింత ఉత్సాహంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ లు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖేడ్ ఎస్సై రావుల శ్రీ శైలం,రామకృష్ణ, వెంకటేశ్వరరావు,దుర్గా రెడ్డి, ఎస్సైలు,స్థానిక పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,వైద్య సిబ్బంది, ఖేడ్ కౌన్సర్లు బాణాపురం రాజు, షారుఖ్ ఖాన్, కర్ర. మహేష్ కుమార్ చౌహాన్, సుబుర్ సాబ్ కౌన్సిలర్,మరియు రక్తదానం చేసిన స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## "శంకర్ దూకుడుడ షాద్‌నగర్ రాజకీయాల్లో సునామీ!
### ప్రత్యర్థులకు నిద్రలేని రాత్రులు" అందరివాడిగా నిలిచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరుడు అందరివాడు..! షాద్‌నగర్ అభివృద్ధికి దిశానిర్దేశం"



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 18: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాజకీయాల్లో తనదైన స్టైల్‌తో దూసుకుపోతూ నియోజకవర్గాన్ని పూర్తిగా తన ప్రభావంలోకి తీసుకెళు న్నారనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం అనే డబుల్ స్ట్రాటజీతో ప్రజల మన్ననలు పొందుతూ, ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.ప్రతి గ్రామం, ప్రతి పేదవాడి సమస్యపై ఫోకస్ పెడుతూ, "అందరివాడు" అనే ఇమేజ్‌ను కేవలం మాటల్లో కాకుండా చర్యల్లో చూపిస్తున్నారు. అవసరమైన చోట వెంటనే స్పందన, పనుల్లో వేగంఇవి శంకర్ రాజకీయ బలం గా మారుతున్నాయి.ఇక ఆయన పెరుగుతున్న ప్రజాభిమానంతో షాద్‌నగర్ రాజకీయ సమీకరణలు మారుతున్నాయన్నది స్పష్టమవుతోంది. ఒకప్పుడు బలంగా ఉన్న ప్రత్యర్థి వర్గాలు ఇప్పుడు రక్షణాత్మకంగా మారి వ్యూహాలు మార్చుకునే పరిస్థితి ఏర్పడింది."ప్రతి పేదవాడి ముఖంలో ఆనందమే నా లక్ష్యం" అంటూ ముందుకు సాగుతున్న శంకర్ దూకుడు ఇలాగే కొనసాగితే, వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్ రాజకీయాల్లో ఏకపక్ష పరిస్థితి రావచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి.

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న
### ఖేడ్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయ ణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజక వర్గంకంగ్టి మండల పరిధిలోని జాంబ్గి(బి) గ్రామంలో శనివారం నిర్వహించిన గృహప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన విరమణి భర్త సంజప్ప, గారినూతన ఇందిరమ్మ ఇళు గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన గృహంలోకి ప్రవేశించిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ షాదుల్ సబ్,దత్తు రెడ్డి,రామ గౌడ్, కృష్ణ రెడ్డి సర్పంచ్లు,వెంకట్ రావు మాజీ మాట్,మొగల్ రెడ్డి,మాధవ్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

**- బి యల్ ఓ శిక్షణలో సబ్ కలెక్టర్ ఉమా హారతి**




నారాయణఖేడ్ ఏప్రిల్ 17 నేటి శుభోదయ ప్రతినిధి:జనగణన సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను తప్పులు లేకుండా, సమగ్రంగా పరిశీలించాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ..ఒకే ఇంటిలో నివసించే కుటుంబ సభ్యుల పేర్లు ఓటారు జాబితాలో వేర్వేరు చోట కాకుండా ఒకే చోట ఉండేలా చూడడం జనగణన ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇంటింటి సర్వేకు వెళ్ళినప్పుడు మరణించిన వారి పేర్లను తొలగించడం,కొత్త ఓటర్లను చేర్చడం చేయాలి అన్నారు.కుటుంబ సభ్యులందరినీ ఒకే చోట గ్రూప్ చేసి మ్యాపింగ్ చేయాలి అన్నారు.2026 నాటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కు సంబంధించి మ్యాపింగ్, ఎనుమేరేషన్ మరియు అన్నెక్సుర్ తప్పకుండ నమోదు చేయాలి అన్నారు.మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల వివరాలను సేకరించడానికి అనెక్జర్ ను ఉపయోగించాలి అన్నారు.ఓటరు జాబితాలోని వివరాలు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న ఓటర్ల వివరాలు సరిపోలితే వారిని అన్నెక్సుర్ 3 లో నమోదు చేయాలి అన్నారు.నెల రోజుల పాటు అత్యంత కీలకంగా ఇంటింటి తనిఖీ కార్యక్రమం నిర్వహించాలి అన్నారు.అనెక్జర్ 4 ఇది మ్యాపింగ్ కాని ఓటర్ల కోసం కేటాయించబడిందని,ఓటరు జాబితాలో పేరు ఉండి, క్షేత్రస్థాయిలో వారు మ్యాపింగ్ కాకపోతే (ఉదాహరణకు: ఇల్లు మారినవారు లేదా అందుబాటులో లేనివారు) వారి వివరాలను అన్నెక్సుర్ 4 ద్వారా సేకరించాలి అన్నారు.కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిన వారు లేదా అర్హత ఉండి జాబితాలో లేని వారి కోసం కూడా అన్నెక్సుర్ ను ఉపయోగించాలి అన్నారు.పకడ్బశీదిగా, పక్కాగా,ఎటువంటి పొరపాట్లు లేకుండా నెల రోజుల పాటు కార్యక్రమం కొనసాగించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా బేగం,నాయబ్ తహసీల్దార్ రాజు పాటిల్,గిర్ధావర్ మాధవరెడ్డి,శిక్షకులు భూమయ్య,నర్సింలు, బిఎల్ఓ లు,ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం రోడ్ ఎక్కిన తండా ప్రజలు

**- నెల రోజులుగా త్రాగడానికి మంచినీళ్లు రాక అవస్థలు పడుతున్న ప్రజలు**



నారాయణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంసిర్గపూర్ మండలం జీవుల తాండలో గత నెల రోజులుగా త్రాగడానికి నిత్యవసరలకు మంచినీరు రాక తండా ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని శనివారం రోడ్డుపైన ధర్నా నిర్వహించారు. జీవుల తండా ప్రజలు మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతిరోజు ప్రతి ఇంటికి త్రాగడానికి వాడుకోవడానికి మంచినీళ్లు పుష్కలంగా వచ్చేవని 24 గంటలు క్యాబ్ ఆన్ చేస్తే నీళ్లు మా వాకిట్లోకి వచ్చేవని తెలిపారు. కానీ ఇప్పుడు మాత్రం వేసవికాలంలో ఏర్పడడంతో తండాలో మంచినీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు.గత నెల రోజుల నుండి ఒక్క చుక్క నీటిని కూడా విడుదల చేయలేదని చెప్పారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి వెంటనే స్పందించి మా తండాకు మంచినీరు అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ఏళ్ల తరబడి నిర్మాణ దశలో ఉన్న రుక్కితండ గ్రామపంచాయతీ భవనం

**- పంచాయతీరాజ్ ఏఈ, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి - సర్పంచ్ రమాదేవి, మల్లి బాబు యాదవ్ - నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని**



ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ ::: పంచాయతీరాజ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నప్పటికీ బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై అధికారులపై చర్యలు తీసుకోవాలని రుక్కి తండ గ్రామ ప్రజలు శనివారం కామేపల్లి ఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎండిఓ వెంటనే స్పందించి కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్, సర్పంచ్ రమాదేవి మండల అధికారుల సమక్షంలో నాటి పంచాయతీరాజ్ ఏఈ కి ఫోన్ చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం యొక్క పూర్తి వివరాలను, బిల్లుల మంజూరికి సంబంధించిన పత్రాలు గురించి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని సమాచారం. ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఏళ్ల తరబడి బేస్ మెంట్ లెవల్ లో ఉన్న భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలని రుక్కి తండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, మల్లి బాబు యాదవ్ అధికారులను కోరారు. గ్రామ పంచాయతీ భవనం లేక స్థానిక పాఠశాల భవనంలో సమావేశాలు చేసుకోవడం జరుగుతుందని, నిర్మాణం చేద్దామనుకుంటే స్థలదాత అడ్డం తిరుగుతూ, నాకు ఆరోజు భూమి పరిహారం కింద ఇస్తానని చెప్పి, ఏమి ఇవ్వలేదని, ఎలాంటి అగ్రిమెంటు చేయించుకోలేదని, ఆ స్థలంలో నేను ఇల్లు కట్టుకుంటానని చెబుతున్నాడని, స్థలదాత అగ్రిమెంట్ లేకుండా గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, పంచాయతీ భవన నిర్మాణం ఎలా చేపట్టారని, బిల్లులు ఎలా మంజూరు చేశారని రుక్కితండా గ్రామ ప్రజలు ఎండిఓ ను నిలదీయడం జరిగింది. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణముల కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్లక్ష్యం చేశారని ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్ కురసం రామ్మూర్తి, బానోత్ అశోక్ జాటోత్ సాయికుమార్, ఉబ్బని బాబు బానోతు దాన్యా నాయక్, లాకావత్ రాములు, కురసం రవి,



ముత్తబోయిన సత్యనారాయణ చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన కుమార్, ఎజ్జు సతీష్, బొమ్మగాని సుఖేందర్, కోట రాజా గుంట్ల వెంకటేష్, కొంకట్ల భద్రయ్య, గుగులోత్ రవి మేకల మల్లికార్జునరావు లాకావత్ నెహ్రూ, లాకావత్ నరేష్ బానోత్ దేవ్ సింగ్, మాలోత్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# మన శరీరంలో కాలేయం అత్యంత కీలకమైన అవయవం

**బూర్గుల ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ కాలేయ దినోత్సవం**

**కాలేయ దినోత్సవం నిర్వహించిన రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 18: మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో కాలేయం (లివర్ )ఒకటని ఇది శరీరంలో అనేక ముఖ్యమైన జీవక్రియలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని, మనం తీసుకునే ఆహారము నీరు ఔషధాలు వంటి అన్ని పదార్థాలను శుద్ధి చేయడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఇది 500 పైగా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కే లలితాదేవి అన్నారు.ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యమరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి ఫరూక్ నగర్ మండలం బూర్గుల ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ కాలేయ దినోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలేయానికి ప్రత్యేకంగా పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం కలగవచ్చని, ముఖ్యంగా కాలేయం దెబ్బతిన్న ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని నిశ్శబ్దహంతకుడు అని పిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం కాలేయ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని మద్యం సేవనం మాత్రమే కాకుండా అధిక కొవ్వు వున్న ఆహారము ,జంక్ ఫుడ్ , వ్యాయామం లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి కారణంగా "నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ " కేసులు కూడా ఘననీయంగా పెరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కే లలితా దేవి తెలిపారు.

### మంచి అలవాట్లు....పటిష్టమైన కాలేయం


ప్రతిరోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు వ్యాయామం చేయాలి , సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి , జంక్ ఫుడ్ అధిక కొవ్వు పదార్థాలు , చక్కెర పానీయాలు తగ్గించాలి. మద్యపానం పూర్తిగా నివారించాలి , తగినంత నీరు తాగాలి , ఏడాదికి ఒకసారి కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి. హెపటైటిస్ బి వంటి వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి."మంచి అలవాట్లు -పటిష్టమైన కాలేయం"అని నినాదంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో పౌరుల ఆరోగ్యమే కీలకమని, కాలేము మన శరీరంలోని నిశ్శబ్ద ఇంజన్ వంటిదని, అది ఎంత స్మూత్ గా రన్ అయితే, మన జీవితం అంతా కాలం సాఫీగా సాగుతుందని, ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా శారీరక తమ చేస్తూ మన కాలేయాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేద్దాం. కాలేయ రక్షణ జీవన రక్ష అని గుర్తిద్దామని రంగారెడ్డి జిల్లా డాక్టర్ కే లలితా దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు, బూర్గుల వైద్యాధికారి డాక్టర్ రఘురాం, డాక్టర్ జయప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటరమణి స్టాఫ్ నర్స్ సునీత ఫార్మసిస్ట్ రాజశ్రీ, హెల్త్ అసిస్టెంట్ రెడ్డి నాయక్ ఏసి సిబ్బంది పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల జనాభాను తగ్గించడం, రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్రే

**- ఈ తీరును తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరుకాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం**

**- కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు**

**- కోకాపేటలో భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం, మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణచివేసేందుకు ప్రభుత్వ స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పికొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరుకాపు నేతలు స్పష్టం చేశారు.తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు,పార్టీలు భావజాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సమాజమంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందని, రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి, ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరుకాపుల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పటేల్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ , పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు.కాగా,గత ప్రభుత్వం మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో 5, ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే. మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆర్థిక వనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యమ వుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది.ఈ సందర్భంగా మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సవివరంగా చర్చించారు.త్వరలో కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమై భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు.అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది.మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాధృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస అవగాహన, పరిజ్ఞానం లేకుండా, వాస్తవాలను గ్రహించకుండా,పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు.ఇందుకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు.

హైదరాబాద్ లో సమావేశమై ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించనున్నట్లు మున్నూరు కాపు సంఘం, ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది.రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రౌతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్ధార్ పుటం పురుషోత్తం రావు పటేల్,నాయకులు ఇసంపల్లి వెంకన్న పటేల్, కాశెట్టి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్,వెంగళ రమేష్,ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు,మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు సాదారణ ఎన్నికల బందోబస్తు విధులకు హాజరౌతున్న హోమ్ గార్డ్ సిబ్బందికి మెడికల్ మరియు కనీస అవసరాల కిట్లు పంపిణీ

**విధుల్లో ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి, సంగారెడ్డి జిల్లా కు మంచి పేరు తీసురావాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి: తమిళనాడు రాష్ట్రంలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తు విధులకు సంగారెడ్డి జిల్లా నుండి వెళుతున్న 38 మంది హోమ్ గార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మెడికల్ మరియు కనీస అవసరాల కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. దూర ప్రాంతాలలో విధులు నిర్వహించేందు వెళుతున్న సిబ్బంది బాగోగులను దృష్టిలో ఉంచుకొని, అవసరమైన ప్రాథమిక ఔషధాలు, బిస్కెట్స్, వ్యక్తిగత అవసరాల సామగ్రి అందుబాటులో ఉండేలా ఈ కిట్లు అందజేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే విధుల్లో అప్రమత్తంగా ఉండి, ఎలాంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలున్న నేరుగా సంగారెడ్డి జిల్లా పోలీసు డ్యూటి డాక్టర్ కు కాల్ చేసి, మెడిసిన్స్ వివరాలను తెలుకోవచ్చు అన్నారు. విధి నిర్వహణలో లేదా వ్యక్తిగత సమస్యలున్నా సంబంధిత అధికారుల ద్వారా నా దృష్టికి తీసుకురాలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డిఎస్పీ నరేందర్, పోలీసు డ్యూటి డాక్టర్ జ్యోతి, డానియెల్ ఆర్ఐ హోమ్ గార్డ్స్, ఆర్ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, బందోబస్తు విధులకు వెళుతున్న ఆర్.ఎస్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అర్డిఓ వెంకట్ రెడ్డికి నెలరోజుల జైలు శిక్ష 2000 జరిమానా



రాజేంద్రనగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ అర్ డిఓ వెంకట్ రెడ్డికి కోర్టు ధిక్కరణ కింద నెల రోజుల జైలు,రూ.2వేల జరిమానా విధించింది.పెద్ద షాపూర్లోని 74 ఎకరాల భూ వివాదంలో ఉత్తర్వ్యాలు జారీ చేయడంలేదని యూసుఫుద్దీన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.విచారణ జరిపిన కోర్టు..సూచించిన టైమ్కి ఉత్తర్వ్యాలు జారీ చేయలేదని తీర్పునిచ్చింది.జరిమానా చెల్లించకుంటే 2వారాలు శిక్ష పొడిగించాలంది.ఆప్పీల్కు వీలుగా తీర్పు అమలను 2వారాలు నిలిపేసింది.

## "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమాలు



ఏప్రిల్ 13 నుండి 18 వరకు 6 రోజుల పాటు గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మునిపల్లి ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి: పటేల్ ఫంక్షన్ హాల్ బుదేరా నందు సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం నాడు మండలంలోని అన్ని గ్రామాల యువకులకు హెల్మెట్లు పంపిణీ చేయనైనది. ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని యువకులకు డిఎస్పి సూచించారు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించినారు. అనంతరం హెల్మెట్ ధరించాలంటూ అవగాహన కల్పిస్తూ పటేల్ ఫంక్షన్ హాల్ నుండి బుదేరా ఎక్స్ రోడ్ మీదుగా పెద్ద గోపులారం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఇట్టి హెల్మెట్లను అల్లాపూర్ సర్పంచ్ నారాయణ సహకారంతో వివిధ గ్రామాల చెందిన ద్విచక్ర వాహనదారులకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో కొండాపూర్ సీఐ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్సై ఎం రాజేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, యువకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో 100వ వారం అన్నదానం కార్యక్రమం లో పాలుగోన్నా దేశ్ పాండే



సంగారెడ్డి ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పట్టణం లో బిజెపి సంగారెడ్డి పట్టణ కోశాధికారి కైలా సందీప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి 100వ వారం అన్నదానం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండేఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ మందుల నాగరాజు కసని వాసు దోమల విజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి తులసి రెడ్డి సంతోష్ శ్రీకాంత్ క్రాంతి కులకర్ణి నరేష్ గౌడ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు....

## భవిష్యత్తులో చంద్రబాబు పరిస్థితి కూడా అంతే

-- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో బిజెపి తో పొత్తుపెట్టుకున్న పార్టీల మనగడ ప్రశ్నార్థకమే అంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో నితీష్ కుమార్, మహారాష్ట్రలో ఎక్‌నాథ్ షిండే పరిస్థితి చూస్తూనే ఉన్నామని, భవిష్యత్తులో టీడీడీ, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందంటూ పేర్కొన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో శనివారం చిట్‌చాట్ చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి సీట్లు తక్కువగా ఉన్నాయని, అందుకే టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని.. భవిష్యత్‌లో బిజెపి బలం పెరిగితే టిడిపి ని పక్కనపెడతారని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమే, వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగం. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అన్నారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరు, ఆంధ్రప్రదేశ్ లో అపోజిషన్ కి కేవలం 11 సీట్లే ఉన్నాయి. అలా అని ఆంధ్రప్రదేశ్ కు నేను రాజు అని చంద్రబాబు నాయుడు చట్టం తీసుకొస్తే ఒప్పుకుంటారా.. అని ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సూచించారు.అంతకుముందు మీడియాతో మాట్లాడిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేసే మోదీ కుట్రను ప్రజలంతా కలిసి ఓడించారన్నారు. డీలిమిటేషన్ బిల్లును పక్కనపెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లును మళ్లీ సోమవారం సభలో పెట్టాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో వేరే వేరే ముసుగు తొడుక్కుని వస్తే తాము కచ్చితంగా గుర్తిస్తామన్నారు సీఎం రేవంత్. సీట్ల పెంపులో మోదీ ఎన్నుకున్న విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కిషన్ రెడ్డి తనను విమర్శించడం మాని దక్షిణాదికి అన్యాయం జరగకుండా ప్రత్యామ్నాయం ఏంటో సూచించాలన్నారు సీఎం రేవంత్. మోదీ సంతోషం కోసమే కిషన్ రెడ్డి, లక్ష్మణ్ పని చేస్తున్నారన్నారు. తేజస్వి వ్యాఖ్యలను సీఎం రేవంత్ తప్పుబట్టారు. తెలంగాణపై మోదీ తరహాలోనే తేజస్వి కూడా మాట్లాడారన్నారు.

### పటాన్‌చెరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయ 18వ వార్షికోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు



పటాన్‌చెరు నేటి శుభోదయప్రతినిధి. :శాంతి నగర్‌లో గల అయ్యప్పస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్ గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ గూడెం మధు సంజీవ్ రెడ్డి నర్రా భిక్షపతి ధనరాజ్ గౌడ్ గుండమొల్ల రాజు చందు శంకర్ , అంజి నగేష్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు ఎం పి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

### మహిళా శక్తికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 18 నేటి శుభోదయ :మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి)భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తూ వారి ఆర్థిక భారాన్ని తగ్గించామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలు కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ) మహిళలకు వడ్డీ లేని రుణాలు మరియు వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం ద్వారా మహిళలను "లక్షాధికారులు" చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరా గాంధీ హయాం నుండే కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇస్తోందని, స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు మహిళల వాటా పెరగాలని ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళా కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళా కాంగ్రెస్ పై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని, వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.రాబోయే రోజుల్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మామిండ్ల ఝాన్సీ రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల నిర్ణయమే ఫైనల్..

### అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు..



అమీన్పూర్ నేటి శుభోదయ: శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి (గ్యూ) ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ బిల్, మహిళా బిల్ లలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి పాత బస్ స్టాండ్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ పాల్గొన్న

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.సంగారెడ్డి



ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్రలు చేస్తుంటే.. మోదీ, బీజేపీ ప్రభుత్వం ఇంట్లో కూర్చొని,దేవుడి పేరుతో ఓట్ల రాజకీయం చేస్తూ, అధికారం దక్కించుకుంటోందిదేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్న మోడీని ఈ దేశ ప్రజలు మూడో సారి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టారు. దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలని జనాల మధ్య తిరుగుతున్న రాహుల్ గాంధీని ప్రధానిని ఎందుకు చేయడం లేదు ఈ విషయం గురించి దేశ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం



వుందిఅనంతరం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ బిల్లు ప్రతులు దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగ్గారెడ్డి కామెంట్స్ గ్రామాల నుంచి రాజధాని వరకు ఈ దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేలా అంబేద్కర్ గారు హక్కులు కల్పించారు .కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం.. ఈ దేశ ప్రజల హక్కులను కాల రాయాలని కుట్రలు చేస్తోంది.డీలిమిటేషన్ ఇష్టానుసారంగా చేస్తున్నారని, ఈ బిల్ పాస్ అయితే దేశం తీవ్రస్థాయిలో నష్టపోతుందని రాహుల్ గాంధీ చర్చ పెట్టారు.రానున్న ప్రమాదాన్ని ముందుగానే రాహుల్ గాంధీ గుర్తించారు. దేశ ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారకుండా ఉండేందుకు, బిజెపి సాగిస్తున్న పొలిటికల్ గేమ్ ను ఆపడానికి రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక, పార్లమెంటును కేవలం తాము ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే వాడుకుంటోంది. ఈ దేశ ప్రజల జీవితాల గురించి, వారి భవిష్యత్తు గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి పార్లమెంటులో చర్చించడానికి ప్రధాని మోడీ రెడీగా లేరు.దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతరం జనాల్లో ఉంటున్న రాహుల్ గాంధీని అడ్డుకునేందుకు మాత్రమే ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు జోడోయాత్ర, న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ దేశంలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను దగ్గర నుండి గమనించారు. వాటి పరిష్కారమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. ఒకప్పుడు పార్లమెంటులో సామాన్యుల గురించి చర్చించడానికి ఎంపీలందరికీ అవకాశం కల్పించేవారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజల సమస్యల గురించి మాట్లాడడానికి ఎంపీలకు అవకాశమే ఇవ్వడం లేదు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బంగారం, పెట్రోలు, డీజీలు, ఎరువులు ఇలా అన్నింటి ధరలు పెరిగాయి. రైతులకు మేలు చేసే పథకాలు ఏవి అమలు కావడం లేదు.దేశ ప్రజలు ఈ విషయాలను గమనించాలి. దేశ ప్రజల హక్కులను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం అండగా నిలవాలి

# ఖమ్మం జిల్లాకు గర్వకారణం

### జేఎన్‌టీయూ పాలక మండలిలో కాటేపల్లి నవీన్ బాబు





ఖమ్మం, నేటి శుభోదయ ::: జేఎన్టీయూ పాలక మండలి ఖమ్మం జిల్లా కే గర్వకారణం అని ప్రియ దర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా నన్ను నియమించి నందుకు విశ్వవిద్యాలయ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, ఇది నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, ప్రియదర్శిని విద్యా సంస్థల మొత్తం కుటుంబానికి, అలాగే ఖమ్మం జిల్లాకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని , గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగంలో సేవ చేయడం నా ధ్యేయంగా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారిని ఉన్నత స్థానాలకు చేర్చడం నా లక్ష్యం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే నమ్మకంతో ముందుకు సాగుతూ, విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని , ఈ కొత్త బాధ్యతను మరింత బాధ్యతగా స్వీకరించి, ఇంజనీరింగ్ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యను రూపుదిద్దడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాను.ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ, మా సంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఈ సందర్భంగా మా ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఆయన చూపించిన అంకితభావం, దూరదృష్టి, నిరంతర కృషి ఫలితంగా ఈ గౌరవప్రదమైన బాధ్యత లభించడం చాలా సంతోషకరం. జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా ఆయన సేవలు మరింత విస్తరించి, ఇంజనీరింగ్ విద్యా అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని మేము విశ్వసిస్తున్నాము. ఆయన మార్గదర్శకత్వంలో మా విద్యాసంస్థలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాయని, ఈ గౌరవం ఖమ్మం జిల్లాకే కాకుండా మొత్తం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు జె.ఎన్.టి.యూ హైదరాబాద్ పాలక మండలి సభ్యునిగా నియామకం విద్యారంగానికి ఒక గొప్ప గుర్తింపు. విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు. ఆయన నాయకత్వంలో విద్యా రంగంలో కొత్త మార్పులు, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన హెచ్,ఓడిలు డాక్టర్ యం. వెంకటేశ్వరరావు, ఐ.నరసింహారావు, డి.రమేష్, డాక్టర్ పి. విజయలక్ష్మి, ఐ. అనిత, ఎన్. జయమ్మ, జి హరికృష్ణ, ఆర్ వి ఎన్ ఎస్ ప్రసాద్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు తమ హర్షం వ్యక్తం చేశారు.



## సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



సదాశివపేట ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. గత మూడు రోజులు గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దర్గా లో హజరత్ సయ్యద్ షా మహమ్మద్ సాహబ్ 422 వ ఉర్సే షరీఫ్ మరియు హజరత్ మహబూబ్ పాశ 52 వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సంయుక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన కవ్వాలి కార్యక్రమం ఆహుతులను అలరించింది. కవ్వాలి కార్యక్రమం నిర్వాహకులను, దర్గా కమిటీ సభ్యులను జగ్గారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, కవ్వాలి కార్యక్రమం బాగుందని నిర్వాహకులను అభినందించారు.



### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాలతో

మల్కాజ్గిరిలో మైనారిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం



నేరెడ్ మెట్, ఏప్రిల్ 18:మల్కాజ్గిరి నియోజకవర్గంలో రాజకీయ చైతన్యం మరింత బలపడే దిశగా కీలక సమావేశం జరిగింది. శనివారం మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు, మల్కాజ్గిరి ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆనంద్‌బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి మైనారిటీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమం, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి డివిజన్‌లో పార్టీ స్థాయిని మరింత బలపరచాలని నిర్ణయించారు.లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, నాయకులంతా సమన్వయంతో పనిచేస్తే నియోజకవర్గంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. మైనంపల్లి హనుమంతన్న మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.


## ఆత్మస్థైర్యం కోల్పోతున్న యువత

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆత్మస్థైర్యం అన్యోన్యత భావంతో విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు మనోవేదనకు గురిచేస్తున్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్, డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులలో తమకు మార్కులు తక్కువ వచ్చాయని బ్యాక్ లాగు మిగిలిపోయాయని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులకు వేదనలకు గురిచేస్తున్నారు. మరో విషయం ఏమిటంటే రిజల్ట్స్ రాకముందే ఎక్కడ ఫెలవుతామని భయంతో కూడా ఆత్మహత్యల పాల్పడుతున్నారు. తమకు అనుకున్న దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని తమకంటే తమ మిత్రులకు ఎక్కువ వచ్చాయని పోల్చుకుంటూ ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులను వ్యయ ప్రయాసలను ఎదుర్కొని తమ పిల్లలను చదివించుకునే ఉంటే వారు తమ కళ్ళముందే ఆత్మహత్యలకు పాల్పడితే వారి బాధ వర్ణాతీతం. ఈనాటి సమాజంలో ఎక్కువ శాతం ఒక్క సంతానంతోనే సరిపెట్టుకుంటుంటే ఆ సంతానం ఈ చర్యలకు పాల్పడితే తాము ఎందు కోసం బతకాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తక్కువ ఏమి కాదు కొందరు తల్లిదండ్రులు మార్కులు తక్కువ వచ్చాయని వేధించటం వల్ల కూడా ఈ సంఘటనలు పునరావృతం అవుతున్నాయి . కావున తల్లిదండ్రులు పిల్లలపై అధిక వత్తిడి శ్రమను కలిగించకుండా చూడాలి. పోటీ ప్రపంచంలో ఇమడ లేని చదువుపై శ్రద్ధ లేని వారు కూడా ఈ ఆత్మహత్యలపై పరుగెడుతున్నారు. వీరిలో ఆత్మస్థైర్యాన్ని మనో నిబ్బరాన్ని ధైర్యాన్ని పెంపొందించేందుకు కొన్ని మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అన్యోన్యత భావాన్ని తొలగించే విధంగా యోగా మెడిటేషన్ తో పాటు మానసిక కౌన్సిలింగ్లను నింపితే వారిలో ఉన్న భయం పోగొట్టి ప్రతిభను పాఠవాన్ని నింపిన వారం అవుతాం తల్లిదండ్రులు సైతం కూడా కొంత సమయాన్ని వారికి వెచ్చించి వారి యొక్క కదలికలు ఎదుర్కొంటున్న సమస్యలను నివారించేందుకు కృషి చేయాలి. వారి పట్ల దురుసుగా కాకుండా ప్రేమభావంతో ఉంటే ఎటువంటి ఆత్మహత్యలను నివారించి తమ పిల్లలను రక్షించుకున్న వారమవుతాం.

### పెంజర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలు

గ్రామ కరోబార్ బాలకృష్ణా రెడ్డి

మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 18:ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, అహర్నిశలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నందిగామ మండలం పెంజర్ల గ్రామ కార్యదర్శి గౌస్ పాషా జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కరోబార్ బాలకృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కేక్ కట్ చేసి తినిపించి శాలువాతో సన్మానించి గౌస్ పాషా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేపల్లి రవీందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ ఆనంద్ గౌడ్, మరియు డ్రీమ్ టీం మిత్ర బృందం.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలను కాపాడవచ్చు



నారాయణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'మహా రక్తదాన శిబిరానికి' ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే స్వయంగా పాల్గొన్నారు.యువత ముందుకు రావాలి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలు తక్కువగా ఉన్నాయని, అత్యవసర సమయాల్లో రోగులకు రక్తం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, తద్వారా బ్లడ్ బ్యాంకులకు సహకరించాలని పిలుపునిచ్చారు. 'అరైవ్-అలైవ్'పై అవగాహన:రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'అరైవ్ - అలైవ్' (అర్రివే - అలీవ్ ) ప్రోగ్రాంపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది మరియు భారీ సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

## అనంతసాగర్ బాలికల ఉన్నత పాఠశాలలో నూతన మరుగుదొడ్ల కాంప్లెక్స్ ప్రారంభం. విద్యార్థినులకు సైకిళ్లు, పుస్తకాలు అందజేస్తామని రోటరీ క్లబ్ హామీ




కొండాపూర్ మండలం. అనంతసాగర్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి :బాలికల విద్యకు మరియు పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తూ, రోటరీ క్లబ్ (మొయినాబాద్, చందానగర్ మరియు సదాశివపేట) సంయుక్త ఆధ్వర్యంలో అనంతసాగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను ఘనంగా ప్రారంభించారు. పాఠశాలలో సరైన టాయిలెట్ సౌకర్యాలు లేక బాలికలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న రోటరీ క్లబ్, తక్షణమే స్పందించి ఐదు గదులతో కూడిన అత్యాధునిక, హైజినిక్ టాయిలెట్ కాంప్లెక్స్‌ను నిర్మించింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మొయినాబాద్ అధ్యక్షులు ఓదెల రాజశేఖర్ గారు మాట్లాడుతూ.. "విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును చేపట్టాం. కేవలం మరుగుదొడ్లే కాకుండా, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాల భవనానికి పూర్తిస్థాయిలో రంగులు వేయించి, పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం," అని ప్రకటించారు. విద్యార్థినులకు మరిన్ని వరాలు:సైకిళ్ల పంపిణీ: సైదాపూర్ గ్రామం నుండి నిత్యం ఆటోల్లో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్న ఆరుగురు విద్యార్థినులకు క్లబ్ తరపున సైకిళ్లను అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.విద్యా ప్రోత్సాహం: గతేడాది ఈ పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటీ (×××) సీటు సాధించడం గర్వకారణమని, రాబోయే రోజుల్లో మరిన్ని సీట్లు సాధించేలా విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను అందజేస్తామని తెలిపారు.నిరంతర మద్దతు: పాఠశాల అభివృద్ధికి ఏ అవసరమున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పూర్తి చేయడానికి రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా కార్యదర్శి శివాని టిబ్రేవాల, సునీత (క్లబ్ సర్వీస్ డైరెక్టర్), చందానగర్ క్లబ్ కార్యదర్శి రంజిత్, ప్రభావతి (సర్వీస్ డైరెక్టర్), సదాశివపేట క్లబ్ ఎలెక్టెడ్ కార్యదర్శి మఠం రాచన్న స్వామి, వినోద్ కుమార్ (సర్వీస్ డైరెక్టర్), డైరెక్టర్ బలరాం రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నవీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన : జర్నలిస్టులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సర్పంచ్ మునగపాటి నవీన్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగింది, ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని గొప్ప గొప్ప పదవులు స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాము , ఈ కార్యక్రమంలో విశ్వంభర, వి3 రిపోర్టర్ నాగేష్, వార్తా వేదిక సూర్య రిపోర్టర్ దనపగారి చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆర్రైవ్య - అలైవ్ రోడ్ భద్రతా కార్యక్రమాలు




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఆరైవ్యూ- అలైవ్ అనే థీమ్ తో ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా భద్రత అవగాహన, అమలు కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని బుట్ట కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ రితీ రాజ్, ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హన్మంత రావు , ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేకర్ రెడ్డి , మాదాపూర్ శ్రీధర్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్రైవ్య- అలైవ్అనే థీమ్ నినాదం గమ్యస్థానానికి చేరుకోవడం" లేదా "జీవించి చేరుకోవడం" అని అర్థం. ఇది ప్రధానంగా రోడ్డు భద్రత కోసం ఉపయోగించే నినాదం. వేగం, మద్యం మత్తు, మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే మరణాలను తగ్గించి, వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అనిపి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.సమాజంలో ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా అధికారులు సూచనలు చేస్తున్నప్పటికి 1.25 లక్షల మంది ప్రాణాలు కోల్పోయ్యారు..రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన ప్రజలు వారి కుటుంబాలను రోడ్డు పై వదిలేసి ప్రాణాలు కోల్పోయ్యారు.. ప్రతి నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చూస్తున్నప్పటికి ప్రజల్లో మార్పు రావడం లేదు.ప్రతి రోజు రోడ్డు ప్రమాదాలు జరగడానికి చాలా కారణాలు ఉన్నాయి.. రోడ్ల పై మైనర్లు సైతం వాహనాలు నడుపుతు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.. సమాజంలో కుటుంబాల కోసం వాహనాలు



నడుపుతున్న ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. సమాజంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యత వహించి రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయడంలో భాగస్వాములు కావాలి.. ప్రజలందరూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించడంలో ప్రజలు సైతం ముందుండాలి.. రాష్ట్రంలో రోడ్డు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నారు.అంతే కాకుండా రోడ్డు సమస్యల పరిష్కారం కోసం జిహెచ్ఎంసి నిధులలో

# బ్రెయిన్ స్ట్రోక్ తో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ పోలగాని మృతి

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పోలగాని శ్రీనివాసరావు (57) హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు 1995లో లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పనిచేశారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ఖమ్మం నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని ఖమ్మం నగర పరిధిలోని బోనకల్ రోడ్డులో గల ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్ లో గల ఆయన స్వగృహానికి తరలించారు. నిజాయితీకి నిబద్ధతకు పేరుగాంచిన శ్రీనివాసరావు విధుల నిర్వహణలో అటు అధికారులు మన్ననలు ఇటు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. పోలీస్ శాఖలో ఆయన మంచి పేరు సంపాదించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎండలను సైతం లెక్కచేయకుండా తన విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ఈ మేరకు శ్రీనివాసరావు హైదరాబాద్ తరలించగా



అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం ఉదయం ధంసలాపురంలో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

### పలువురు ప్రముఖుల నివాళులు

ట్రాఫి క్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్రీనివాసరావు గౌడ్ మృతి చెందారని వార్త తెలుసుకొని పలువురు ప్రముఖులు నగర పరిధిలోని ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్స్ లోని ఆయన స్వగృహం కి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆయన మృతి పోలీస్ శాఖకు తీరనిలోటని ఆ శాఖ అధికారులు, గోపా సంఘ నాయకులు, తోటి ఉద్యోగులు కొనియాడారు. నిజాయితీకి మారు పేరని శ్రీనివాసరావుని ప్రశంసించారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ప్రతాపరెడ్డి, పోలీస్ శాఖ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, రిటైర్డ్ ఏవో నూతక్కి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిపి మల్లయ్య స్వామి గౌడ్, సీఐ రథం భాను ప్రకాష్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, సీనియర్ న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావు గౌడ్, గోపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ శరత్ గౌడ్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ అమర గాని శ్రీనివాస్ గౌడ్ సైదులు గౌడ్ తదితరులు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# విద్యతోనే సమాజ మార్పు ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ అభివృద్ధి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ.**

**మంత్రి సుడిగాలి పర్యటనలో రూ. 27.76 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**పాలిటెక్నిక్‌లో రూ. 43 లక్షలతో మెకానికల్ వర్క్‌షాప్ ప్రారంభం.**

**నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు ప్రాధాన్యం.**



సంగారెడ్డి ఏప్రిల్ 18: నేటి శుభోదయ ప్రతినిధి: విద్యే సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు.శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ హాలాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ. 43 లక్షలతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని, అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఇప్పటికే పాలిటెక్నిక్, జేఎన్టీయూ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, వ్యవసాయ, మహిళా కళాశాలలతో పాటు మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాలికల భద్రత, వసతుల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధులు రూ. 10 కోట్ల తో నియోజకవర్గంలోని విద్యాసంస్థలలో మౌలిక వసతుల మెరుగుదల పనులు చేపడుతున్నట్లు వివరించారు.ఇదిలా ఉండగా, మంత్రి తన పర్యటనలో భాగంగా రూ. 27.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అందోల్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించగా, చెరువు కట్ట వద్ద రూ. 5 కోట్లతో నిర్మించనున్న పర్యాటక రెస్టారెంట్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 20 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం పనులను ప్రారంభించారు. రూ. 53 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ పాండు, ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్,న్యూ లాండ్ ఫౌండేషన్ ప్రతినిధి డి వి రెడ్డి,సర్పంచ్ సంధ్యా రాణి, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత బిల్లు, రాజకీయ వాస్తవాలు, ఆవేదన, ఆత్మపరిశీలన

**బెక్కం వేణుగోపాల్ రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గం**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ: వీగిపోయిన మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ వ్యాప్తంగా కోట్లాది మహిళల్లో ఆశలను రేకెత్తించినా, ఆచరణలో నిలవలేకపోయిన ఒక చారిత్రాత్మక అవకాశం. ఈ బిల్లును ప్రవేశపెట్టిన తీరు, దాని చుట్టూ నడిచిన రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే మహిళల సాధికారత పట్ల నిజమైన నిబద్ధత కంటే, రాజకీయ ప్రయోజనాల లెక్కలు ముందుకు నడిపినట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పైకి మహిళలపై ప్రేమ, గౌరవం అనే భావనను ప్రదర్శించినా, లోపల మాత్రం అవకాశవాద రాజకీయమే ప్రధాన పాత్ర పోషించినట్లుగా అనిపిస్తుంది. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, రాజకీయ ప్రతినిధిత్వం కల్పించాల్సిన ఈ బిల్లు, మరోసారి రాజకీయాల బలిపీఠంపై నిలిచిపోయింది. వీగిపోయిందనే విషయం ప్రజలకు తెలిసింది. కానీ దాని వెనుక ఉన్న ఉద్దేశాలు, వ్యూహాలు "నోట్లో ఒకటి, నొసటితో మరొకటి" అన్నట్టుగా ప్రజలకు బహిర్గతమవుతున్నాయి. మహిళా సాధికారత పేరుతో ముందుకు వచ్చిన ఈ చర్చలో, డిలిమిటేషన్ అంశాన్ని కలిపి తీసుకురావడం ద్వారా అసలు లక్ష్యం ఏమిటన్న అనుమానం సహజంగానే ఉత్పన్నమైంది. మహిళల అభ్యున్నతికి స్పష్టమైన మార్గదర్శకత ఇవ్వాల్సిన సమయంలో, రాజకీయ లాభ నష్టాల కోసం ప్రతిపక్షాలను బలహీనపరిచి, మహిళల మద్దతు పొందాలనే ప్రయత్నం కనిపించడం విచారకరం. ఇది కేవలం ఒక బిల్లు విఫలం కావడం మాత్రమే కాదు ఇది మహిళల ఆశలు, వారి స్వరం, వారి భవిష్యత్తుకు తాత్కాలిక నిరాకరణ. అయితే, ఈ పరిణామాన్ని ఒక రాజకీయ మలుపుగా కూడా చూడవచ్చు. అధికార పక్షంపై ప్రశ్నలు లేవనెత్తే ఈ సందర్భం, ప్రతి పక్షాలకు ఒక అవకాశం. కానీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే సామర్థ్యం, వ్యూహం, నాయకత్వం అవసరం. లేకపోతే, అదే పరిస్థితిని తిరగరాసే శక్తి మళ్లీ ప్రత్యర్థి వర్గాల చేతుల్లోకి వెళ్తుంది. ఈ సమయంలో అత్యంత అవసరమైంది అంతర్మథనం, ఆత్మపరిశీలన, మేధోమథనం. గతంలో యూపీఏ కాలంలో ఉన్నట్లు, అనుభవజ్ఞులైన నాయకత్వం, మేధావుల మార్గదర్శకత్వం ఎంతో కీలకం. ఆ కాలంలో డా. మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, ఏ.కే. ఆంటోనీ, పి. చిదంబరం వంటి అనుభవజ్ఞుల మేధస్సును సమన్వయం చేస్తూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయంగా ఫలితాలను ఇచ్చాయి. అదే విధంగా సమగ్ర చర్చలు, వ్యూహాత్మక ఆలోచనలు లేకుండా, ప్రస్తుత శక్తివంతమైన నాయకత్వాన్ని ఎదుర్కోవడం సులభం కాదు అన్నది స్పష్టమైన వాస్తవం. రాబోయే రోజుల్లో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో రాజకీయ పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేయనున్నాయి. ఈ రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు, భవిష్యత్ జాతీయ రాజకీయ సమీకరణాలకు పునాది కావచ్చు. నా ఆలోచన ప్రకారం, ప్రస్తుత పరిణామాలు అధికార పక్షానికి ఒక హెచ్చరికలా కనిపిస్తున్నాయి. ఒక "కౌంట్ డౌన్" ప్రారంభమైనట్లు భావించవచ్చు. కానీ అదే సమయంలో, ప్రతిపక్షాలు తమ బలహీనతలను గుర్తించుకుని, సరైన వ్యూహంతో ముందుకు రాకపోతే, ఈ అవకాశమే మరోసారి చేజారిపోవచ్చు. అలా అయితే, అధికార పక్షం తమ రాజకీయ పాచికలను మళ్లీ విజయవంతంగా ప్రయోగించే అవకాశం ఉంది. మహిళా సాధికారత ఒక నినాదం కాదు అది దేశ అభివృద్ధికి, సమానత్వానికి, ప్రజాస్వామ్య బలానికి మూలస్తంభం. అందుకే, దీనిపై రాజకీయ ప్రయోజనాల కంటే, నిజమైన నిబద్ధత, పారదర్శకత, కార్యాచరణ అవసరం. మహిళల భవిష్యత్తు, దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది.

# వరంగల్ లో క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 18 నేటి శుభోదయ: ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చేస్తున్న ఐదుగురిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు.వరంగల్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు క్రికెట్బెట్ 99.విఐ,బెస్ట్ 2020.కామ్ వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకుడు తాడెం భరత్‌తో పాటు, బెట్టింగ్‌లో పాల్గొంటున్న ములుక శ్రీనివాస్, లౌద్య వెంకన్న, పైడి శ్రీధర్, వంగ రమేష్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి రూ. 1,02,000 నగదు, 5 స్మార్ట్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్టార్ట్ కావడంతో క్షేత్రస్థాయిలో బెట్టింగ్ కూడా మొదలైంది!స్మార్ట్ ఫోన్లలో ప్లే స్టోర్, వివిధ సెర్చ్ ఇంజిన్ల నుంచి యాప్స్ ఇన్ స్టాల్ చేయడం, మ్యాచ్ ను బట్టి బెట్టింగులు కాయడం షురూ అయ్యింది. పల్లె, పట్నం తేడా లేకుండా ఈజీ మనీ కోసం అలవాటుపడుతున్న యువకులు ఈ బెట్టింగ్ బాగోతం నడిపిస్తుండగా, ఏటా రూ.కోట్లలో ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయి.ఇందులో




మోసపోతున్న యువకులే ఎక్కువగా ఉంటుండగా, ఉన్నదంతా కోల్పోయి సూసైడ్స్ చేసుకుంటున్న వాళ్లు చాలామందే ఉన్నారు. ఐపీఎల్ స్టార్ట్ కావడం, గతంలో చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో వరంగల్ పోలీసులు అలర్ట్ అయ్యారు. గతంలో బెట్టింగ్ కేసుల్లో పట్టుబడిన వారిపై నిఘా పెట్టడంతో పాటు అనుమానాస్పద ట్రాన్సాక్షన్స్ పై ఫోకస్ పెడుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

**: డిఎస్పీ ఆదినారాయణ**

**- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ - అలైవ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ**

కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరైవ్ - అలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ లో: రహిమాన్ కాలనీ, అనుషమ్మ కాలనీ లో మురికి చెత్త తొలగింపు

**-ఖేడ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మురికి కాలువలు తొలగిస్తున్న దృశ్యం**




నారాయణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని రహిమాన్ కాలనీ, అనుషమ్మ కాలనీ, భూమయ్య కాలనీ, టర్నింగ్ పాయింట్ లో ఉన్న చెత్తాచెదారంను మున్సిపాలిటీ సిబ్బంది వానాలపై వేసుకొని జూకల్ శివారు లోని దంపింగ్ యార్డ్ కు తరలించారు. నారాయణఖేడ్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు శనివారం చెత్తాచెదారమును పరిశుభ్రమ చేస్తున్నామని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. రోడ్లపై పడి ఉన్న చెత్తాచెదారం కాగితాలను తొలగించ పనులను మున్సిపల్ సిబ్బంది ద్వారా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు మున్సిపల్ అధికారులు ఇచ్చిన చెత్త బుట్టలో ఇంటి యజమానులు చెత్తాచెదారం అందులో వేసి మున్సిపల్ అధికారులకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు వార్డుల వారీగా శానిటేషన్ పనులు చేపట్టడం జరుగుతుందని శానిటేషన్ పనులు నిరంతరము జరుగుతాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెత్తాచెదారం రోడ్లపై చెత్త వేయరాదని చెత్తబుట్టలలొ వేసి మున్సిపాలిటీ వానలు వచ్చినప్పుడు అందులో వేయాలని వారు అన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి

**: డిఎస్పీ ఆదినారాయణ**

**- కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ - అలైవ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరైవ్ - అలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి





చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## విజేత హై స్కూల్ లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు



నారాయణఖేడ్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ ప్రతినిధి: విద్యార్థుల పరీక్షలు పూర్తయి నూతన ఉత్తేజంతో ఉన్నత తరగతిలోకి వెళుతున్న సందర్భంగా నారాయణఖేడ్ విజేత హై స్కూల్ ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని క్రమశిక్షణతో చదువుతూ ముందుకు సాగాలని సూచించారు.పట్టుదల, సమయపాలన, కష్టపడి చదవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభం అయిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి వార్షిక ఉత్సవాలు

**ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు**



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి వారి 29 వ వార్షికోత్సవం ఏప్రిల్ 18వ తేది నుండి 22 వరకు జరపబడే తిరునాళ్ళ ఉత్సవంలో భాగంగా శనివారం ముత్యాలమ్మ తల్లి ఆలయం నందు జరిగిన ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ తల్లివారిని దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను తిరునాళ్ళ ఉత్సవ కమిటీ సభ్యులు పంపిణి చేశారు. ఐదు రోజుల పాటు తిరునాళ్ళు జరగనుండటంతో ఇప్పటికే తిరునాళ్ళు జరిగే ప్రాంగణంలో ఏర్పాట్లు, చురుగ్గా పనులు జరుగుతున్నాయి. ముత్యాలమ్మ తల్లిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించబడే తిరునాళ్ళకు దమ్మపేట పరిసర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు వేల సంఖ్యలో పాల్గొంటారు. దూర దూరాల నుంచి రక రకాల విజ్ఞాన, హస్తకళా వస్తువులు, పిల్లల ఆట వస్తువులు, గృహోపకరణాలు, మిఠాయి, ప్రత్యేక వంటకాల దుకాణాలు మరియు విద్యుత్ ప్రభలు, రంగుల రాట్నాలు, పిల్లలు, పెద్దలు ఎక్కే ప్రసిద్ధమైన యాంత్రిక సవారీలు తదితర వాటిని ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రజల నిర్ణయమే ఫైనల్ అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు

**అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము**

**ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్..**



పటాన్చెరు: ఏప్రిల్ 18 (నేటి శుభోదయ) ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రజల కోసం దూసుకెళ్తున్న మేయర్ మూడ్ గణేష్

**వేసవి వేడిని ఎదుర్కొనేందుకు ప్రత్యక్షంగా రంగంలోకి దిగిన మేయర్ మూడ్ గణేష్!**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18,( నేటి శుభోదయ),కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండాలని సంకల్పంతో మేయర్ మూడ్ గణేష్ స్వయంగా ముందుండి పలు కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించారు.ప్రజల అవసరాలపై అప్రమత్తంగా స్పందిస్తూ అమలు స్థాయిలో చర్యలు తీసుకుంటున్న నాయకత్వం ఇదే అని మేయర్ గణేష్ మరోసారి నిరూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, వివిధ పార్టీల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే




ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు రామవరం ( కొత్తగూడెం) హెడ్ ఆఫీస్(కొత్తగూడెం)పోస్ట్ ఆఫీస్(కొత్తగూడెం)బస్టాండ్ ఆటో స్టాండ్(కొత్తగూడెం) రైల్వే స్టేషన్(కొత్తగూడెం)కూరగాయల మార్కెట్(కొత్తగూడెం)దమ్మపేట సెంటర్ (పాల్వంచ)అంబేద్కర్ సెంటర్ (పాల్వంచ)మున్సిపల్ ఆఫీస్ (పాల్వంచ)బస్టాండ్ (పాల్వంచ) లలో ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిస్తున్న మేయర్ మూడ్ గణేష్ నాయకత్వంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల సేవే లక్ష్యంఅనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు మేయర్ మూడ్ గణేష్.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన పోలీస్ అసోసియేషన్, అధికారులు, సిబ్బంది

ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 1995 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఆకస్మికంగా బ్రెయిన్ కు స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పోలీస్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పోలీస్ అసోసియేషన్, పోలీస్ అధికారులు, సిబ్బంది భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సేవలను స్మరించుకుంటూ ఎంతో నిబద్ధతతో, నిజాయితీగా సేవలు అందించారని, ఆయన మరణం తీరని లోటని,వారి సేవలు చిరస్మరణీయమని సహచరులు కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి డిలిమిటేషన్ కుట్రలు, మహిళా రిజర్వేషన్ మోసం పై కాంగ్రెస్ రిలే దీక్ష



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్‌లో యువ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ చైర్మెన్ అయాజ్ అహ్మద్ ఖాన్ పాల్గొనీ ప్రసంగించారు .బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ దీక్ష కొనసాగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గర్వాన్ని కించపరిచే ఈ వ్యాఖ్యలు అసహ్యకరమని, ఇవి కేవలం ఒక వ్యక్తి అభిప్రాయం కాకుండా మొత్తం రాష్ట్ర ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు.డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన ద్వారా తెలంగాణ వంటి రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయకుండా, డిలిమిటేషన్‌తో అనుసంధానం చేసి వాయిదా వేయడం బీజేపీ ప్రభుత్వ అసలు ఉద్దేశాన్ని బయటపెడుతోందని విమర్శించారు. మహిళల సాధికారతపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీగా తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన దీక్షలో



పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు పమితలు అందజేసి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివ రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మైనారిటీ నాయకులు అజీమ్, డివిజన్ అధ్యక్షులు జహంగీర్, ఒబీసీ నాయకులు హరి కిషన్, బాలరాజ్ ముదిరాజ్, వంశీ,వాసు,ప్రవీణ్,రత్నాచారి,ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆదిత్య భీమని, మధు, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు శ్రీదేవి, జయ, శాంత, పార్వతి, అలాగే ప్రజలు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

**రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాధ్యతగా వ్యవహరించాలి : డిఎస్పీ ఆదినారాయణ**

**కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరివ్- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, ( నేటి శుభోదయ)త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాల లో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరివ్- ఆలివ్ ప్రోగ్రాంలో వాహనదారుల కు స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను




పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు.హెల్మెట్,సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రజల భద్రత, శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో పెరుగుతున్న చైన్ స్నాచింగ్ దొంగతనాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో చైన్ స్నాచింగ్ దొంగతనాలు ఇటీవల కాలంలో మళ్లీ మొదలయ్యాయి. కొన్ని ప్రాంతాలలో రెక్కీలు నిర్వహించే మహిళలు ఎప్పుడు బయటకు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు తెలుసుకొని పక్కా ప్రణాళికతో ఈ దొంగతనాల పాల్పడుతున్నట్లు అర్థమవుతుంది. ఇటీవల ఇటీవల ఖానాపురం హవేలీలో లోని ఒక ప్రాంతంలో ఈ చైన్ స్నాచింగ్ కి పాల్పడినట్టు తెలుస్తోంది. గతంలో పోలీసుల అప్రమత్తతో నివారించగలిగిన తిరిగి మళ్లీ మొదలవు తున్నాయి. ఒంటరిగా వెళుతున్న రాత్రి వేళల్లో వెళ్తున్న మహిళలనే వీరు టార్గెట్ చేసుకొని టూ వీలర్ పై వచ్చి గొలుసు దొంగతనాలు పాల్పడుతున్నారు. కొందరు ఒంటరిగా వచ్చి అదును చూసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ దొంగల పై ప్రజల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది. ఎప్పటికప్పుడు పోలీసులు సైతం హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు.

## ఘనంగా 'దరువు జాతర' వాల్ పోస్టర్ ఆవిష్కరణ.



గజ్వేల్, 18 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ఆట, పాటలతో ప్రజలను చైతన్యపరిచిన కళాకారుల కృషి అనన్య సామాన్యమని పలువురు వక్తలు కొనియాడారు. 'దరువు' సంస్థ స్థాపించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఈనెల 20న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న 'దరువు జాతర' మహోత్తర కార్యక్రమ వాల్ పోస్టర్‌ను గజ్వేల్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ కళాకారులు శనివారం ఆవిష్కరించారు. దరువు ఎల్లన్న రాసిన, దరువు అంజన్న ఆలపించిన "వీరులారా వందనం.. విద్యార్థి అమరులారా వందనం" పాట ఉద్యమ సమయంలో ప్రతి ఒక్కరినీ కదిలించిందని గుర్తుచేశారు. దరువు సంస్థ ద్వారా వందలాది మంది కళాకారులకు వేదికను కల్పించి, ఉపాధి మార్గాలను చూపిస్తూ ఉద్యమాన్ని సజీవంగా ఉంచారని పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, బిజెపి నాయకులు సల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లె పల్లెనా అన్యాయాలను ఎదిరిస్తూ ప్రజలను ఐక్యం చేసిన కళాకారుల పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎల్ల సిద్ధులు, సోము నరేష్, పూదరి ప్రవీణ్, అక్కారం చిన్న లక్ష్మణ్, లింగారెడ్డిపల్లి సీరియల్, డప్పు ప్రశాంత్, డప్పు ప్రకాష్, మల్లేష్, రమేష్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు రవీంద్రభారతిలో జరగనున్న ఈ 'దరువు జాతర'కు కళాకారులు, తెలంగాణ వాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సంక్షేమ వారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు**

**– విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల నిర్వహణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సంక్షేమ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. అలాగే వసతి గృహాలలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులు, విద్యా ప్రమాణాలపై చర్చించాలని తెలిపారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడి బాట కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో వారు రోజువారీగా కార్యక్రమాలలో పాల్గొని పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 82 శాతం పూర్తయ్యిందని, రాష్ట్రంలో రెండవ స్థానంలో కొనసాగుతున్నామని, జూన్ 2వ తేదీలోగా 100 శాతం నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ వారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం సంక్షేమశాఖ అధికారులు జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చేరిన విద్యా అవగాహన నమోదు పెంపుపై దృష్టి




కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం నిర్దవెల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థుల నమోదు పెంపు, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ, అక్కడ లభించే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్య ప్రతి పిల్లవాడి హక్కు అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పిల్లలను పాఠశాలలో చేర్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు నాగరాజు, చెన్నయ్య, చంద్రయ్య, రమేష్, రిజ్వానా బేగం, మోహిజ్, మంజుల, జంగేశ్, వెంకటమ్మ, మల్లయ్య, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జనగణన-2027కు శిక్షణ:తాసిల్దార్ రవీందర్ దత్తు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ): కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన 2027వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శంషాబాద్ మండలం తహసిల్దార్ రవీందర్ దత్తు తెలిపారు.శనివారంశంషాబాద్ మండలంలో 18న కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జనగణన-2027 కార్యక్రమానికి సంబంధించి మొదటి విడతలో భాగంగా,శంషాబాద్ క్షేత్ర స్థాయి సిబ్బందిగా నియమితులైన ఉపాధ్యాయులకు ఫేజ్-×శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మండల తహసీల్దార్ కె.రవీందర్ దత్,డిప్యూటీ తహసీల్దార్ వాణి రెడ్డి అధ్యక్షత వహించారు.ఫేజ్-× అనగా ఇళ్ల జాబితా లెక్కింపుకు సంబంధించి,రెండు విడతలుగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడనున్నది.మొదటి రోజు 18 శుక్రవారం మండల తహసీల్దార్ కె.రవీందర్ దత్ జనగణన ప్రాముఖ్యతను వివరించారు.జిల్లా,రాష్ట్ర,కేంద్ర స్థాయిలలో పాలసీ రూపకల్పన,ప్రభుత్వ పథకాల అమలు,భవిష్యత్ ప్రణాళికల కోసం ఈ జనగణన గణాంకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.డిప్యూటీ తహసీల్దార్ వాణి రెడ్డి,ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచనలు చేశారు.అదేవిధంగా,క్షేత్ర స్థాయిలో ఉన్న జీపీఓల సేవలను,పంచాయతీ కార్యదర్శుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారిణి శ్రీవాణి,మాస్టర్ ట్రైనర్లు అయిన కిష్టా రెడ్డి,భాస్కర్,శంషాబాద్ మండల ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సామ్రాజ్య వాదం,యుద్ధోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

**ఆర్థిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: అమెరికా,ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై జరుపుతున్న యుద్ధం కేవలం రెండు దేశాల మధ్య జరిగే ఘర్షణ కాదని,ఇది పెట్టుబడిదారీ విధానం యొక్క అనివార్య ఫలితమని ప్రముఖ ఆర్థిక,రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం లో గల సుందరయ్య భవన్ లో జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ అధ్యక్షతన మారుతున్న ప్రపంచం – సోషలిజం ప్రాధాన్యత అనే సెమినార్ లో అందె సత్యం మాట్లాడుతూ యుద్ధాలు ప్రధానంగా లాభాల కోసం,మార్కెట్ల కోసం మరియు వనరుల కోసం జరుగుతాయని,సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ దేశాలు కొత్త మార్కెట్లు,చౌకైన ముడి పదార్థాలు, పెట్టుబడికి అనుకూలమైన ప్రాంతాల కోసం పోరాడ తాయన్నారు.దేశీయంగా ఉన్న తీవ్రమైన వర్గ వైరుధ్యాలు,ఆర్థిక సంక్షోభాలు,నిరుద్యోగ సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి పాలకవర్గాలు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపిస్తాయన్నారు. యుద్ధాల వల్ల ఆయుధాల తయారీ కంపెనీలు భారీ లాభాలను పొందుతాయని ఈ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తారు అని చెప్పారు. యుద్ధోన్మాదం కార్మికవర్గ అంతర్జాతీయవాదాన్ని దెబ్బతీస్తున్నదని,కార్మికులు తమ సొంత దేశ పాలకుల వెనుక నిలబడేలా చేసి, వారి వర్గ శత్రువును గుర్తించకుండా అడ్డుకుంటుందన్నారు.నేడు సోషలిస్టు దేశాలు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా చర్చలు,దౌత్యం, శాంతియుత సహజీవనాన్ని సమర్థిస్తున్నాయన్నారు.యుద్ధాలు దేశభక్తి వల్లనో,జాతీయ గౌరవం వల్లనో రావని



పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల రేటు పడిపోయినప్పుడు,కొత్త మార్కెట్లు,చౌకైన ముడి పదార్థాలు,శ్రమశక్తిని దోచుకోవడానికి,పెట్టుబడిని పెట్టుబడిగా మార్చడానికి మాత్రమే సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలకు దిగుతాయన్నారు.అనంతరం జిల్లా రాజకీయ విద్యా విభాగం సభ్యులు బోడపట్ల రవీందర్ తెలుగులో అనువదించిన భగత్ సింగ్ ఒక సమగ్ర అవగాహన అనే ఒక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ ఆవిష్కరణలో సిపియం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రజల మధ్య విభేదాలు సృష్టించి,యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి లాభాలు పొందే సామ్రాజ్యవాద ధోరణిని భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారని,మతం పేరుతో ప్రజలను విభజించడాన్ని,మతోన్మాదాన్ని ఆయన ఖండించారని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సమానత్వం,కుల మత రహిత సమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బుగ్గవీటి సరళ,బండి పద్మ,యర్రా శ్రీనివాసరావు,మెరుగు సత్యనారాయణ,రాజకీయ విద్యా విభాగం సభ్యులు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మ గంటి అంజమ్మ-రాములు గౌడ్ జ్ఞాపకార్థం ఎండాకాలంలో బాటసారులకు దప్పిక తీర్చేందుకు అంబలి కేంద్రం ప్రారంభం

**:రాజ్ కుమార్ గౌడ్.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):వేసవికాలంలో బాటసారులకు నా వంతుగా అంబలి తాపిస్తే పుణ్యఫలం లభిస్తుందని రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు.శనివారం శంషాబాద్ మున్సిపాలిటీ తొండపల్లి గ్రామంలో కొమ్మ గంటి అంజమ్మ-రాములు గౌడ్ జ్ఞాపకార్థం రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేసవికాలంలో ప్రజలకు,ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాజ్ కుమార్ గౌడ్ సూచించారు.పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం అంబలి కేంద్రం ద్వారానైనా కొంతైనా లభిస్తుందని ఆయన తెలిపారు.అంతేకాకుండా బాటసారులు,వాహన చోదకులు ప్రతి ఒక్కరూ ఉచిత అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## దళిత రత్న రుక్మారావును సన్మానించిన హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం చే ప్రధానం చేయబడిన దళిత రత్న పురస్కార గ్రహీత , స్థానిక ఎస్ఎస్సీ కాలనీ ఎస్సీ బీ బాలుర వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ , జిల్లా హెచ్ డబ్ల్యూ ఓ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావును శనివారం హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. స్థానిక ఎస్సీ బి బాలుర వసతిగృహంలో రుక్మారావును విద్యార్థుల తల్లిదండ్రులు ఇనుప గోపి, గౌతమి, విద్యార్థి కార్తీక్ లు శాలువా, బోకే తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ బి బాలుర వసతిగృహం ఉద్యోగులు తిరుపతిరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జయకేతనం: 467 మార్కులతో బోనకల్ విద్యార్థి ప్రతిభ



బోనకల్, ఖమ్మం జిల్లా ,బోనకల్ మండలానికి చెందిన విద్యార్థి కొణతాలపల్లి పార్ధ సాయి అన్వేష్ సీబీఎస్సీ 10వ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చాడు. మొత్తం 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు.ఖమ్మంలోని హార్వెస్ట్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న అన్వేష్ ఈ విజయాన్ని సాధించడంపై కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. అన్వేష్ తల్లిదండ్రులు నాగేశ్వరరావు, కృష్ణవేణి తన కుమారుడి విజయంపై గర్వం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అన్వేష్ నీ బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ, గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు తదితరులు అభినందించారు. అన్వేష్ మాట్లాడుతూ, తాను సాధించిన విజయానికి తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం అందించిన సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నాడు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఇతర విద్యార్థులకు సందేశం ఇచ్చాడు.విద్యార్థి విజయాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో కలిసి స్వీట్లు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ విజయం బోనకల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.రంగారెడ్డి,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు,ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు,షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు,మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు.విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ,చిత్రలేఖనం,పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని,వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై



చర్చించాలని సూచించారు.స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం,బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని,రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులకు సూచనలు చేశారు.జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.సంక్షేమ శాఖల అధికారులు,ప్రాంతీయ సమన్వయకర్తలు,మండలాల ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు,తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కె.శ్రీనివాస్,పిడి డి ఆర్ డి ఏ శ్రీలత,సిపిఓ సౌమ్య,డిపిఓ సురేష్ మోహన్,డీఈఓ సుశీందర్ రావు,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు కేషు రామ్,రామేశ్వరీ దేవి,నవీన్ కుమార్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ల పై అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ ఏసీబీ శ్రీధర్




రాజేంద్రనగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):ఫుట్ పాత్రను ఎవరైనా అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చి వేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద జిహెచ్ఎంసి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ తెలిపారు.శనివారం అత్తాపూర్ నుండి శివరాం పల్లి వరకు అక్రమంగా నిర్మించిన ఫుట్‌పాత్ ఆక్రమణలపై సర్కిల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజల నుండి స్పందన రాకపోవడంతో టౌన్



ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తుతో కూల్చివేతలు నిర్వహించారు.ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల ప్రజలకు,ముఖ్యంగా పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు తెలిపారు.నగరంలో ట్రాఫిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇకపై ఎవరైనా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చేస్తే,వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని,నిర్మాణాలను కూడా కూల్చివేస్తామని సర్కిల్ అధికారులు హెచ్చరించారు.

## సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే జర్నలిస్టులు వారి కుటుంబం కోసం హెల్మెట్ ధరించాలి

**ఎస్ ఐ లవ కుమార్**



నేటి శుభోదయ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి హోప్ న్యూరో హాస్పిటల్ వైద్యుడు కృష్ణమూర్తి సహకారంతో విలేకరులకు ఎస్సై లవకుమార్ ఆధ్వర్యంలో హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే మనతో పాటు మన కుటుంబం సురక్షితంగా ఉంటుందని అన్నారు. కాలంతో పాటు పరిగెడుతూ నిరంతరం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే జర్నలిస్టులో కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సమాజంలోపాత్రికేయుల పాత్ర చాలా గొప్పదని వారు ప్రతి రోజు వార్తలు సేకరిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు వార్తలు కవర్ చేస్తారని అన్నారు..వాహనాలు నడిపేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో ఉండాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి వివరిస్తూ, డ్రైవర్ ముందుగా తన వాహనం పరిస్థితి గురించి




తెలుసుకుని ఉండాలని అన్నారు. వాహనాన్ని ఎంత వేగంగా నడపడం కాకుండా ఆ వేగాన్ని నియంత్రించగలగడం ముఖ్యమని అన్నారు. అజాగ్రత్తగా వాహనం నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని అన్నారు. పత్రిక విలేఖరులకు 30 హెల్మెట్లు పంపిణీ చేశారు . హెల్మెట్ ధరించడం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించడం పై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎస్సై శ్రీహరి, ఏఎస్ఐ రషీద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, బస్వరాజ్ పోలీస్ సిబ్బంది మండల విలేకరులు మల్లేశం, షఫీ, దాసు ప్రభాకర్ సింహ రెడ్డి, నర్సింలు తదితరులు ఉన్నారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ప్రజలకు నీటి సమస్యలు ఉండకూడదు

= సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ఎండాకాలం సందర్భంగా.. ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని స్వయంగా ప్రతి ఇంటింటికి వెళ్లి నీటి సమస్య అడిగి తెలుసుకోవడం జరుగుతుంది గ్రామపంచాయతీ వద్ద చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ప్రజలు వేసవికాలంలో కరెంటు మరియు నీటి సమస్యలు ఉండకూడదని ట్రాన్స్ఫారం శుభ్రపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ వార్డు నెంబర్ ఎం దేవా, ఏం రవి,ఏం మోహన్, ఎం ధర్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కే రాజు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## చిన్నారి పునర్విక‌కు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్

- లోకేశ్ సమక్షంలో హైదరాబాద్ రెయిన్‌బో ఆస్పత్రిలో ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- మంత్రి లోకేశ్, వైద్యులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన పునర్విక కుటుంబ సభ్యులు



అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఎస్ఎంఏ టైప్ -1తో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయం తెలుపుతూ తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు సమకూర్చగా చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు.

### - మంత్రి లోకేశ్ చొరవతో

ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో పునర్వికకు వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ మంత్రి లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి నారా లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### - పాప పునర్విక వివరాలివే

కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన సురేష్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్వికశ్రీ పేరు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. పునర్విక గత ఏడాది ఏప్రిల్ 12న జన్మించింది. పుట్టిన మూడు నెలల అనంతరం పాపలో కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కోట్లలో ఒకరికి ప్రబలే ఎస్ఎమ్ఏ వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి నివారణకు రూ.16 కోట్లు విలువ చేసే ఔషధం అవసరం.

### - ముందుకొచ్చిన దాతలు

చిన్నారి వైద్యసేవలకు దాతలు సహకరించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. నిత్యం పడుతున్న యాతనపై గత ఏడాది నవంబరులో వార్తా పత్రికలు, టీవీల్లో కథనం ప్రచురితమైంది. దీంతో పాప పరిస్థితి తెలుసుకున్న దాతలు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. వీటితో పాటు సామాజిక మాధ్యమాల్లో సైతం ఈ విషయం చక్కర్లు కొట్టడంతో ప్రజలు సైతం స్పందించి విరాళాలు సేకరించి ఇచ్చారు.

## మంగ్లీపై ఆరోపణల్ని ఖండిస్తున్నాం

- ప్రధాన నిందితుల్ని విచారించి బాధితులకు న్యాయం చేయాలి
- బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా హరినాయక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: బంజారా బిడ్డ, ప్రముఖ సింగర్ మంగ్లీపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది భూక్యా హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగ్లీపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగిందని తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, సాక్ష్యాలను చూపాలి. కోర్టు శిక్షిస్తుంది. అలాగాకుండా వీడియా సమావేశం పెట్టి చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంగ్లీ భవిష్యత్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. ప్రధాన నిందితుడిని విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కంపెనీలో మంగ్లీ వాటా ఉందా, బోర్డు డైరెక్టర్‌గా ఉందా అనే విషయాలు తేలకుండా ఆమెపై ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. నిన్ను వదలనంటూ ఏకవచనంతో మాట్లాడడం సరికాదని, న్యాయవాద వృత్తికే సుబ్బారావు కళంకం తెస్తున్నాడని ఆరోపించారు. సాక్ష్యాలు ఉంటే పోలీసులకు అప్పగిస్తే వారే విచారణ జరుపుతారని అన్నారు. అలాగాకుండా బంజారా బిడ్డపై అవాస్తవమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ధరావత్ వీరన్న మాట్లాడుతూ మంగ్లీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అన్నారు. తానే బాధితుల తరుపున ఉంటానని మంగ్లీ చెప్పిందనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. న్యాయవాది బాణోత్ మణిమాల మాట్లాడుతూ మంగ్లీపై ఆరోపణలు బంజారా జాతికి ఘోరమైన అవమానమన్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం చేతకాదని, ట్యాక్స్‌లకు కట్టకుండా తప్పించుకు తీరుగుతున్న వారిని ఏం చేయలేకపోతున్నారని, దేశంలో నెంబర్‌వన్ సింగర్‌గా ఎదుగుతున్న బంజారా బిడ్డపై మాత్రం అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లంబాడీలపై ఎందుకు కక్ష్య కట్టారని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మంగ్లీపై లేనిపోని ఆరోపణలు చేస్తే బంజారా జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకున్న ప్రతిపక్షాలపై టి.శ్రీదేవి విమర్శలు



వికారాబాద్ 18ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్‌లో మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.శ్రీదేవి మీడియాతో మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆరోపించారు. అటల్ బిహారీ వాజపేయి కాలం నుంచే భారతీయ జనతా పార్టీ మహిళా రిజర్వేషన్ కోసం ప్రయత్నాలు చేస్తోందని, అప్పట్లో కూడా ప్రతిపక్షాలే అడ్డుకుందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా వారి వారసులే అదే విధంగా అడ్డుకుంటున్నారని విమర్శించారు. మహిళా బిల్లును అడ్డుకుని జాతీయ విపత్తును అడ్డుకున్నామని చెప్పడం సిగ్గుచేటని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. ఎంఐఎం, కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ మహిళలు సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు పునరాలోచించి మహిళా బిల్లు పాస్ అయ్యేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహేశ్వరం సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం 10వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల 25 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ . ఉప సర్పంచ్ జోరల రమేష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మాజీ సర్పంచ్. కున యాదయ్య. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగయ్య ముదిరాజ్. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు. టిశీగిరికారి బేబీ మక్కాజి.

ఆవులకాడి కృష్ణమ్మ శ్రీశైలం. షేక్ ఆజం. ఆకుల వీరుబాబు. కాకి పరమేష్ ముదిరాజ్ .సున్నం స్వప్న కృష్ణ. జటావత్ రూకేష్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. ఒగ్గు శంకర్ . కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గడగూటి హరికృష్ణ ముదిరాజ్. సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్.కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు స్వర్ణ గంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. కాకి మల్లేష్ ముదిరాజ్. గద గూటి మహేందర్ ముదిరాజ్. ముచ్చింతల శీను. గ్రామ పెద్దలు కావలి చంద్రయ్య ముదిరాజ్ . రవీందర్ రెడ్డి. కటికల పరమేష్ ముదిరాజ్. మిద్దింటి యాదగిరి. ఇమ్మడి వీరేష్.

ముమ్మడి సత్యనారాయణ చారి. మోదీని శివప్రసాద్ . చిప్పిశెట్టి రాఘవేందర్. దొడ్డు రాములు. దొడ్డు కృష్ణ. మహమ్మద్ యూసఫ్ ఖాన్. మహమ్మద్ రిజ్వాన్ .తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా

## కవిత డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాకతీయ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి వ్యాసరచన పోటీలలో కవిత డిగ్రీ కళాశాల విద్యార్థిని వేల్పుల. లక్ష్మీ శ్రీజ (సెకండ్ బిఏ హెచ్ ఈపి ) ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆ విద్యార్థిని,కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ సత్కరించి అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిహెచ్. రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పారుపల్లి రోజా రాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సిహెచ్. రాజేష్ , ఎస్ కే జానీ మియా, అధ్యాపకులు , విద్యార్థులను అభినందించారు.

## జాతీయ యూత్ కాంగ్రెస్ భారత్-యూఎస్ ట్రేడ్ డీల్ కి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

కొండకళ్ల నాగేందర్ రెడ్డి చేపట్టిన కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షలో 10వరోజు.



రాజేంద్ర నగర్,ఏప్రిల్ 18(నేటి శుభోదయ):జాతీయ యూత్ కాంగ్రెస్ భారత్-యూఎస్ ట్రేడ్ డీల్ కి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి చేపట్టిన కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్షలో 10వరోజు ముఖ్య అతిథులుగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి,తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ భవ్యాజి జిల్లా ఇన్చార్జ్ సంతోష్ గౌడ్,అనంతరం జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను రైతులకు జరుగుతున్న అన్యాయం పట్ల వివరిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ తరపున రైతులకు అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా అధ్యక్షునికి,రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ కి నిమ్మరసంతో దీక్ష విరమణ చేర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రవికాంత్ గౌడ్,వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ కమిటీ ఉపాధ్యక్షుడు సైనికేష్,సంజయ్,రమేష్ నాయక్,ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ,ఇర్ఫాన్,కస్తూరి పవన్,కార్యదర్శి దయా గౌడ్, నియోజవర్గ ఉపాధ్యక్షులు చంద్ర యాదవ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ ముదిరాజ్,శ్రీనివాస్,కిరణ్,ఆదర్శ,బబ్లు ముదిరాజు,శశికాంత్, నియోజవర్గాల కార్యవర్గం కమిటీ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్వజ్ఞ కళాశాల విద్యార్థులకు డిఐఈఓ అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థాపించిన మొదటి సంవత్సరంలోనే చరిత్రను సృష్టిస్తూ, రికార్డు స్థాయి ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థాయిలో నిలిచిన సర్వజ్ఞ జూనియర్ కాలేజీ విద్యార్థులను శనివారం డిఐఈఓ రవిబాబు అభినందించారు.సర్వజ్ఞ కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో టాప్ స్థానంలో నిలిచిన ఇంటర్ ప్రథమ సంవత్సరం క్రింది ప్రథమ విద్యార్థులను ఆయన అభినందించారు ఎం పిసి విభాగంలో :వై. వెన్నెల : 468/470, ఎస్ .సాయి మణికంట : 467/470, బి. తరుణ్ : 467/470,వై. అనితర : 467/470,జి. అనన్య వెంకట్ : 466/470, జి. జ్ఞాన దీప్తి : 466/470, వై. గీత మాధురి : 466/470 బైపిసి విభాగంలో : ఐ. సాయి విశ్వనాద్ : 437/440, జ్ఞాన ప్రసూనాశిబ : 435/440, ఎన్. అభినందిత : 434/440, విద్యార్థులకు ఆయన మెమెంటోలను అందించి అభినందించారు.ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ స్థాపించిన మొదటి ఏడాదిలో సర్వజ్ఞ కళాశాల విద్యార్థులు ఇంతటి అత్యున్నత ఫలితాలు సాధించటం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈ ఫలితాల కోసం కృషి చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి ఫలితాలతో పాటు రేపటి భవిష్యత్తులో ఐఐటీ , జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో కూడా సర్వజ్ఞ విద్యార్థులు విజయభేరి మోగిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పరిమిత సంఖ్యలో విద్యార్థులతో ఒక చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో అత్యున్నత శ్రేణి అధ్యాపక బృందంతో సర్వజ్ఞ కళాశాలను నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కళాశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఇంటర్ విద్యారంగంలో అనుభవం కలిగి, పరిమిత సంఖ్యలో విద్యార్థులతో సర్వజ్ఞ క్యాంపస్ నుండి సాధారణ విద్యార్థులతో సైతం అత్యున్నత ఫలితాలు సాధించామని, ఖమ్మం జిల్లా విద్యారంగంలోనే ఒక చరిత్రను సృష్టిస్తున్నామని చెప్పారు.అకడమిక్ డీన్, ఫిజిక్స్ ఫ్యాకల్టీ జనార్ధన్ మాట్లాడుతూ తమకున్న విశేష అనుభవంతో విద్యార్థులను క్రమశిక్షణతో చదువులో తీర్చిదిద్దుతూ తీసుకున్న జాగ్రత్తల మూలంగానే ఈ విజయాలను సాధించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేంద్ర కుమార్, అకడమిక్ డీన్ జనార్ధన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ విజయాలను సాధించిన సర్వజ్ఞ విద్యార్థులను అభినందించారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయండి:ఏఐటీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య

నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకు పోరాడుదాం:ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.



రాజేంద్రనగర్,ఏప్రిల్18(నేటి శుభోదయ):నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డేను నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య తెలిపారు.ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో కే రామస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో చంద్రయ్య పాల్గొని మాట్లాడారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడూలను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి చంద్రయ్య పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని వారందరి తరపున ఏఐటీయూసీ పోరాడాలని ఆయన తెలిపారు.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ..కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు.కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని పర్వతాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్,జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్, వనంపల్లి జైపాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహారెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్రాగిరి, సక్రు నాయక్,కే రాజు,బాబురావు ప్రభాకర్,శివయ్య,రామచంద్రయ్య.జిల్లా సమితి సభ్యులు కాజా పాషా,శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు నీళ్ల సౌకర్యం కల్పించిన = సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ... వేసవికాలంలో గ్రామంలో ఎలాంటి నీటి సమస్యలు ఉండకూడదని ప్రజలకు నీళ్ల సౌకర్యం అందించే ఉద్దేశంతో గ్రామంలో వాటర్ సమస్య ఉందని గమనించిన సర్పంచ్ ఆరో వార్డు మరియు ఏడవ వార్డులో మోటర్లు బిగించి ప్రజలకు నీళు అందించడం జరిగింది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు గ్రామంలో అతి త్వరలో నీటి సమస్య లేకుండా చేస్తాం అంటూ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మ కృష్ణ తో పాటు.. ఉప సర్పంచ్ డి దయాకర్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ సి ఎల్, శ్రీనివాస్ యాదవ్
- మాజీ జడ్పీటీసీ,ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
- బిఆర్ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్



నేటిశుభోదయ:తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన నీరడి లక్ష్మీదేవి భర్త పెద్ద రాములు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతదేహానికి నివాళులర్పించి తమ వంతు సాయంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ 6000/- రూ లు మృతురాలి కుటుంబ సభ్యులకు బి ఆర్ ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్ చేతుల మీదగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యులు గోద శ్రీరాములు,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శివ విజయ్ కుమార్ భాస్కర్,చీపిరి కృష్ణ,ఆయిల్ పెంటయ్య గౌడ్,కుమ్మరి కృష్ణయ్య ,మురళీకృష్ణ,మల్లేష్,పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి

రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని, ఏప్రిల్-18,నేటి శుభోదయ:మంథనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాటారంలో నిర్వహించనున్న రైతు భరోసా విడుదల కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు మంత్రివర్గ సహచరులు,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని సూచించారు.రైతు భరోసా విడుదల కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.



అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలు కేటాయించి ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో మంథని, రామగిరి,కమాన్పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు.

--అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారు?

--- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఏన్కూర్, నేటి శుభోదయ:::అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని గత ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి చేశారు చూపించండి అంటూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఏన్కూర్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం అని, మీ అభివృద్ధి మార్క్ ఎక్కడ అంటూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించిన నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారు? రైతుల సమస్యలు, నిరుద్యోగుల కష్టాలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు అన్నీ విస్మరించి ఇప్పుడు నైతిక విలువలు చెప్పడం ఆశ్చర్యకరం అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పాలనలో జరిగిన వైఫల్యాలను దాచిపెట్టి, ప్రస్తుత ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజాకేంద్రీకృతంగా పాలన కొనసాగిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వంపై ఆధారంలేని ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రాచుర్యం కోసం మాత్రమేనని ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్నమంత్రుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. ముందు మీ పాలనలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచండి. తరువాతే ఇతరులపై విమర్శలు చేయండి అంటూ పువ్వాడ అజయ్‌ను ఉద్దేశించి తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఇకనైనా బాధ్యతాయుత రాజకీయాలు చేయాలని, ప్రజల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. ఎవరు పని చేశారు, ఎవరు మాటలకే పరిమితమయ్యారో వారికి స్పష్టంగా తెలుసు అంటూ హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, జిల్లా సెక్రెటరీలు కొప్పుల ప్రభావతి రెడ్డి , సామెల్, గాలిబ్ , తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 18 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్ లు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు.వసతి గృహాల విద్యార్థులకు క్విజ్,ఉపన్యాసం,చిత్రలేఖనంతదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు.ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు.యువతకు ఉపాధి అవకాశాలపై,నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు.ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్ లు అధికారులకు సూచనలు చేశారు.జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.సంక్షేమ శాఖల అధికారులు,ప్రాంతీయ సమన్వయకర్తలు,మండలాల ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు,తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి,పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్,ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు.ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు.పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీఆర్డీఓ సాయన్న,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,సీపీఓ రతన్,సంక్షేమ శాఖల జిల్లా అధికారులు కృష్ణవేణి,నర్సయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి,హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 20 నుంచి రాష్ట్రవ్యాప్తంగా “సంక్షేమ వారం” నిర్వహణ

: సీఎస్ రామకృష్ణారావు

- సంక్షేమ విద్యా సంస్థల్లో సేవల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి
- విద్యార్థుల అభివృద్ధికి వారంతా ప్రత్యేక కార్యక్రమాలు

హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల బలోపేతం

- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణ లో భాగంగా చేపట్టనున్న వెల్ఫేర్ వీక్ అమలు పై జిల్లాల కలెక్టర్లులతో సమీక్షించిన సీఎస్




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణారావు హైదరాబాద్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా “సంక్షేమ వారం” పాటించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క, ఖమ్మం జిల్లా నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సంస్థాగత యంత్రాంగాలను బలోపేతం చేయడం, సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సేవల పంపిణీని మెరుగుపరచడం, విద్యార్థుల భాగస్వామ్యం, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ సంక్షేమ వారం లక్ష్యాలు. నిర్ణీత కార్యక్రమాలన్నింటిలో పకడ్బందీ ప్రణాళిక, చురుకైన పర్యవేక్షణ, విస్తృత భాగస్వామ్యం ఉండేలా చూడాలని సీఎస్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ ఏప్రిల్ 20 న అన్ని సంక్షేమ విద్యా సంస్థలలో సమగ్ర వంటగది మరియు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని పరిశుభ్రత ప్రమాణాలను నిర్ధారించడానికి అధికారులు సౌకర్యాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ 21న సృజనాత్మకత మరియు మేధో వికాసాన్ని ప్రోత్సహించడానికి, సంక్షేమ విద్యార్థుల కోసం క్విజ్, చర్చ మరియు డ్రాయింగ్ వంటి పోటీలతో కూడిన ప్రతిభా ఉత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 22 న హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చిన్నపాటి మరమ్మతులపై దృష్టి పెట్టాలి. అధికారులు అంచనాలను సిద్ధం చేసి, అవసరమైన అనుమతులు పొంది, వేసవి సెలవుల్లో పనుల అమలుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు ఏప్రిల్ 23న విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, తల్లిదండ్రులు -ఉపాధ్యాయుల సమావేశాలు (పిటిఎంలు) నిర్వహించి, వాటిలో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలని తెలిపారు.ఏప్రిల్ 24న ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలియజేస్తూ, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు.ఏప్రిల్ 25న విద్యార్థుల కోసం క్రీడలు, ఆటలు, కళలు, చేతిపనులు, సంగీతం, డిజిటల్ అక్షరాస్యత, వ్యక్తిత్వ వికాసం వంటి కార్యకలాపాలను చేర్చి వేసవి శిబిరాలను నిర్వహించాలని తెలిపారు.ఏప్రిల్ 26న రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో “బడీ బాటా” కార్యక్రమాన్ని నిర్వహించాలని వివరించారు.ప్రతి కార్యాచరణ అమలును నిశితంగా పర్యవేక్షించాలని, సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూసుకోవాలని, రోజువారీ నివేదికలను సమర్పించి, చివరకు ప్రభుత్వానికి ఒక సమగ్ర ఏకీకృత నివేదికను అందించాలని అధికారులకు కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, పారదర్శకతను పెంచేందుకు అన్ని కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను చురుకుగా భాగస్వాములను చేయాలని, ప్రభుత్వ ప్రధాన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం సంక్షేమశాఖ అధికారులు జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేస్తూ వినూత్న ప్రచారం చేసిన పోలీసులు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 18 నేటి శుభోదయ :వాహనదారులకు గులాబీపూలు అందజేస్తూ.. జాగ్రత్తలు చెప్తూ వరంగల్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా చివరి రోజైన శనివారం వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోడూరు సుజాత ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రజల్లో సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో ‘అరైవ్ - అలైవ్‘ అవగాహన కార్యక్రమాలు వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ట్రాఫిక్ పోలీసులు ‘యముడు‘ వేషధారణతో వాహనదారులకు రోడ్డు భద్రతపై వినూత్నంగా చైతన్యం కల్పిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా వరంగల్ డిసిపి ప్రభాకర్ రావు విచ్చేసి రోడ్డు భద్ర పై అవగాహన కల్పించారు. డిసిపి మాట్లాడుతూ..హెల్మెట్ ధరించని, సీటు బెల్టు లేని, వేగంగా వెళ్లే వాహనదారులను ఆపి, ప్రమాదాల పట్ల హెచ్చరిస్తూ, సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంచుతున్నామని అన్నారు.రోడ్డుపై ధాన్యం ఆరబోసిన చోట పోలీసులతో కలిసి హెల్మెట్ ధరించని, సీట్బెల్ట్ పెట్టుకోని వాహనదారులను ఆపి వారికి గులాబీ పూలు, హెల్మెట్ ధరించిన వారికి ఛాంపియన్ స్టిక్కర్స్ అంటించి అభినందించారు. వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటపుడు హెల్మెట్, ఫోర్ వీల్ నడిపేవారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, లేకుంటే గాయపడిన పువ్వు ఎలా నలిగిపోతుందో హెల్మెట్ ధరించని వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించేటపుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో బలమైన పునాది

వైఫల్యాలను విజయాలకు మెట్లుగా మలచుకోవాలి

- రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం రాత్రి రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్ని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి ఆహ్వానించిన పాఠశాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించి, వారు ఉన్నత స్థాయికి చేరుకునేలా బలమైన పునాది వేయడం లక్ష్యమని అన్నారు.పిల్లలలో పఠన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది చురుకుగా పాల్గొనడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో కొన్నిసార్లు వైఫల్యాలు, అడ్డంకులు ఎదురవుతాయని, అయితే నిరుత్సాహపడకుండా తమ పొరపాట్లను గుర్తించి సవరించుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. వైఫల్యాలను విజయాలకు మెట్లుగా మలుచుకొని మరింత కృషి చేయాలని



అన్నారు.విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం కృషి చేయాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వార్షిక దినోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శృతి లయ సంగీత శిక్షణా సంస్థ 15వ వార్షికోత్సవం,



మియాపూర్,ఏప్రిల్ 18)నేటి శుభోదయ): ప్రాచీన కాలం నాటి నుండి నేటి వరకు శృతిలయ సంగీత శిక్షణ పొందిన వారికి నేడు సమాజంలో ఎంతో ఉన్నతమైన గౌరవం లభిస్తుందని పాణా కాంతి నారాయణ తెలిపారు. 17శుక్రవారం సాయంత్రం, 6:30 గంటలకు, వేదిక:శిల్ప,ఆర్.వి.ధర్మిష్ట,క్లబ్ హౌస్ (క్లబ్ హౌర్) మియాపూర్ క్రాస్‌రోడ్స్, బచుపల్లి ఎక్స్ రోడ్స్,డి.మార్ట్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ. పిఐజి-500049లో శృతి లయ సంగీత శిక్షణా సంస్థ 15వ వార్షికోత్సవం కార్యక్రమని గదగండ్ల రామ కృష్ణ,వారి సతీమణి,రాధిక గదగండ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు పాణా కాంతి నారాయణ,చింత రామ కృష్ణ,పసుపుల హను మంత్రావు విచ్చేశారు.అనంతరం కార్యక్రమాన్ని రాధా రుక్మిణి ప్రారంభించారు.దీంతో కొందరు ముఖ్యులు అని వార్య కారణాల వల్లన సుక్క దానియతా ఈకార్యక్రమానికి రాలేకపోయారన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాంస్కృతిక కార్యక్రమం వివరాలు, అందులో పాల్గొనే విద్యార్థులు..ఎన్.బృందా,జె మహేంద్ర,జి.గీతిక,డి.దైవర్షికు బి.అద్విత,ధోతీజ్ (కాగల్,“అప్ (కాగల్ నగర్).మొదలైనవిసంగీత విభావత,కెప్ బోడ్ వై ద్యా ప్రదర్శన,భక్తిగీతాలు,వాయిద్యం,సంగీతం మొదలైనవి.మొదటి సంవత్సరం సామూహిక కీ బోడ్ వై ద్యా కచేరీ,దీనికి సహాయంగా కొందరు సహాయ సహకారాలు అందించారు అన్నారు.అనంతరం గదగండ్ల రామ కృష్ణ,వారి సతీమణి,రాధిక గదగండ్ల మాట్లాడుతూ.. మేం నిర్వహించిన వార్షికోత్సవం విజయవంతం కావడంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా,కుమారి,అఖిలాష్,తన గురువు సహాయంతో అతిథులను సభా ప్రాంగణానికి ఆహ్వానించారు. ఎంతో వైభవంగా ప్రారంభమై,విజయవంతంగా, సమయానికి ముగిసిన ఈ కార్యక్రమంలో రామ కృష్ణ గడగండ్ల,రాధనా గడగండ్ల ఇద్దరి కృషికి నిదర్శనం.ఇది ఒక పెద్ద విజయం.ఇది ఒక అద్భుత విజయం,ఒక ఆస్కార్ లాంటిదన్నారు.





## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



ఏన్కూర్, నేటీ శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తమ పంటలను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల లాభం చేకూరుతుందని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, జిల్లా సెక్రటరీలు కొప్పుల ప్రభావతి రెడ్డి, తంబళ్ల సామెల్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,గాలిబ్, మాలోతు నరసింహారావు, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఇన్చార్జిఎంపీడీవో కృష్ణ, ఎంపీ ఓ జి వి ఎస్ నారాయణ ఆర్ ఐ శ్రీనివాసరావు, జిపిఓ చర్ల శ్రీనివాసరావు మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

